జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523


సంపుటి 5 సంచిక 153 | హైదరాబాద్, మార్చి 26 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# యుద్ధాన్ని విరమించనున్న రష్యా..!

## ముహూర్తం ఖరారు చేసిన పుతిన్.. ఈలోగా టార్గెట్ ఇదే!

రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి అంతమెప్పుడు ? ఈ ప్రశ్నకు సమాధానం నేరుగా పుతిన్ కూడా ఇవ్వలేడేమో. ఓవైపు దేశంలో యుద్ధానికి వ్యతిరేకంగా ఉద్యమాలు పెరిగిపోతున్నా.. తన ఆంతరంగిక బృందంలోని పలువురు పుతిన్ యుద్ధ కాంక్షకు వ్యతిరేకంగా ఆయనకు దూరమవుతున్నా.. పుతిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా సమాలోచనలు చేయడం లేదని అంతర్జాతీయ మీడియా కథనాలు రాస్తోంది. పలు దేశాలు విధించిన ఆంక్షలొకవైపు.. నెల రోజుల యుద్ధంతో తలెత్తిన సంక్షోభం మరోవైపు కొనసాగుతున్న పుతిన్ వెనుకంజ వేయడం లేదు ప్రస్తుతానికి. ఇంకోవైపు తమ శక్తికి మించి పోరాడుతున్న యుక్రెయిన్ మరిన్ని ఆయుధాల కోసం అమెరికాను, యూరోపియన్ దేశాలను అడుక్కుంటోంది. అదేసమయంలో యుద్ధానికి ముగింపు పలికే దిశగా భారత్‌చైనా, జర్మనీ లాంటి దేశాలు చొరవ చూపాలని యుక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతరచూ కోరుతున్నారు. దేశ రాజధానిని రష్యా దురాక్రమణ నుంచి రక్షించుకోవడమే కాకుండా ఆల్‌రెడీ రష్యా ఆక్రమించుకున్న ప్రాంతాలను సైతం తిరిగి స్వాధీనం చేసుకునేందుకు యుక్రెయిన్ మిలిటరీ ప్రయత్నిస్తోంది. అందుకోసం మరిన్ని ఆయుధాలు కావాలని, యాంటీ ట్యాంకర్ మిస్సైళ్ళు కావాలని పోలండ్, బ్రిటన్, అమెరికా దేశాలను కోరుతోంది. రష్యన్ల దాడులతో యుక్రెయిన్‌లోని పలు నగరాల్లో విధ్వంసం జరిగిపోయింది. తొలుత ఖార్కీవ్.. ప్రస్తుతం పోర్ట్ సిటీ మరియుపోల్ వంటి నగరాలైతే ఒకట్రెండు దశాబ్దాల పాటు పునర్నిర్మాణం చేసినా సాధారణ స్థాయికి చేరుకోలేవన్న స్థాయిలో దెబ్బతిన్నాయి. దేశ రాజధాని కీవ్, ఎల్వీవ్, జఫరోజియా, ఒడెస్సా వంటి నగరాలు కూడా చాలా మటుకు విధ్వంసానికి గురయ్యాయి. కీవ్ రాజధానికి సహజసిద్ధంగా రక్షణగా వున్న నది కారణంగా రాజధానిలో 80 శాతం సేఫ్‌గా వుందని తెలుస్తోంది. అయితే.. అమెరికా తమకందించిన యాంటీ ట్యాంకర్ మిస్సైళ్ళతోనే కీవ్ నగరాన్ని యుక్రెయిన్ మిలిటరీ రక్షించుకోగలిగిందని తెలుస్తోంది. ఇదిలా వుండగా.. ఫిబ్రవరి 24వ తేదీన యుక్రెయిన్ మిలిటరీ దాడులను ప్రారంభించిన రష్యా కూడా నెల రోజుల తర్వాత కూడా తామనుకున్నది సాధించలేక పోతోంది. దాంతో తూర్పు యుక్రెయిన్ ప్రాంతాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు రచించిన ప్లాన్ బీని అమలు చేస్తోంది. బ్లాక్ సీ లోకి చొచ్చుకుపోయినట్లున్న క్రిమియాపై దాదాపు ఎనిమిదేళ్ళుగా ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చిన రష్యా.. అక్కడ్నించి ఈశాన్య యుక్రెయిన్‌లోని డాన్ బాస్ వరకు వున్న ప్రాంతాన్ని యుక్రెయిన్ నుంచి విముక్తం చేయాలని చూస్తోంది రష్యా. అందుకే గత వారం, పది రోజులుగా ఆగ్నేయ యుక్రెయిన్ ఏరియాలో వున్న సముద్ర తీర నగరం మరియుపోల్‌ని విధ్వంసం చేస్తోంది. ఆ నగరం గనక వశమైతే.. క్రిమియా నుంచి ఈశాన్య (మిగతా 2లో..)



## ఉక్రెయిన్ సరిహద్దులో అడుగుపెట్టిన బైడెన్...

వార్సా: రష్యా–ఉక్రెయిన్ యుద్ధ వేళ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పోలండ్‌లో అడుగుపెట్టారు. ఉక్రెయిన్‌కు కేవలం వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలండ్ దక్షిణ ప్రాంతంలోని జెజౌ నగరానికి చేరుకున్నారు. పర్యటనలో భాగంగా ఆయన ఉక్రెయిన్ నుంచి వలస వచ్చిన శరణార్థులకు అందుతున్న సహాయక చర్యలను సమీక్షిస్తారు. నాటో బలగాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. బైడెన్ పర్యటన నేపథ్యంలో పోలండ్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. ఉక్రెయిన్‌కు సరిహద్దులో ఉన్న యూరోపియన్ యూనియన్ దేశాలు అప్రమత్తమయ్యాయి. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా రసాయన ఆయుధాలు ఉపయోగించినా తాము ఉపయోగించబోమని అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం వెల్లడించింది. ముడి చమురు విషయంలో రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు ఒక జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఈయూ, అమెరికా నిర్ణయించాయి.

## లోక్‌సభలో ఆమోదం పొందిన 2022 బడ్జెట్



న్యూఢిల్లీ: కరోనా ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడినప్పటికీ.. ప్రజలపై కొత్తపన్నులు వేయలేదన్నారు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. 2022 మరియు 23 ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెటరీ ఎక్సర్ సైజ్ పూర్తైంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టిన 39 అధికారిక సవరణలకు సభ ఆమోదం తెలపగా.. విపక్షాలు ప్రతిపాదించిన సవరణలు మూజువాణి ఓటుతో వీగిపోయాయి. కోవిడ్ తర్వాత 32 దేశాలు ప్రజలపై పన్నులు వేశాయని చెప్పారు నిర్మలా సీతారామన్. ఈ ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ పన్ను ద్వారా రూ.7 లక్షల కోట్లకుపైగా వసూలయ్యాయన్నారు. టాక్స్ బేస్ విస్తృతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే గొడుగులపై కస్టమ్స్ డ్యూటీ విధించడంపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సమాధానమిచ్చిన నిర్మలా సీతారామన్.. ఎంఎస్ఎంఈల దేశ వాళీ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకే చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## విద్యుత్‌శాఖ డీఈ ఇంట్లో నోట్ల కట్టలు..

### ఏసీబీకి చిక్కినవి 100 కోట్లకు పైగా ఆస్తులు



హైదరాబాద్: ఓ విద్యుత్ శాఖ అధికారిపై ఏసీబీ అధికారులు రైడ్ చేయగా 100 కోట్లకు పైగా ఆస్తులు, నగలు, నగదు బయటపడ్డట్టు తెలుస్తోంది. నల్లగొండ, హైదరాబాద్‌లలో తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులకు కళ్లు బైర్లు కమ్మే నిజాలు కనిపించాయి. రూ. కోట్ల విలువైన భూముల కాగితాలు, తోటల వివరాలు, ఆస్తుల దస్తావేజులతో పాటు బంగారు, వెండి, డైమండ్ ఆభరణాలు ఏసీబీ అధికారులకు లభించాయి. వాటన్నింటినీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటి విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు రూ. 100 కోట్లకు పైగా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మురళీధర్ రెడ్డి మిర్యాలగూడ లో టెక్నికల్ ఏఈగా పనిచేయడంతో పాటు, హాలియాలో ఏఈగా, దేవరకొండ ఏడీఈగా, చౌటుప్పల్ డీఈగా పనిచేశారు. దేవరకొండకు చెందిన శివకుమార్ పేరిట బినామీ లైసెన్స్ తెరిచి ఆయన పనిచేసిన ప్రతిచోటా రూ. కోట్లతో పనులు చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.

## ఏప్రిల్ నుంచి హైదరాబాద్‌లో కొత్త ట్రాఫిక్ రూల్స్..



హైదరాబాద్ : ఏప్రిల్ నుంచి ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేస్తామన్నారు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే చార్జిషీట్లు వేస్తామని హెచ్చరించారు. కోవిడ్‌కారణంగా గ్యాప్ ఇచ్చామని.. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే మునుపటి లాగే కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతామని చెప్పారు రంగనాథ్. హైదరాబాద్ నగర వ్యాప్తంగా స్పీడ్ లిమిట్ ఒకేలా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న రంగనాథ్.. త్వరలో స్పీడ్ లిమిట్ విధానం అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు ఉంటాయని.. తాగి వాహనం నడిపేతే జైలుకు పంపుతామని హెచ్చరించారు ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్. వాహనాల అద్దాలపై స్థాయిని మెన్షన్ చేస్తూ స్టిక్కర్స్ అంటించరాదని.. సుప్రీంకోర్టు గైడ్ లెన్స్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్దంటూ స్టిక్కర్స్ వేసుకొని తిరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. పోలీస్ శాఖ ఇచ్చిన స్టిక్కర్స్ మాత్రమే వాడాలని.. రూల్స్ పాటించని వారిపై 177 మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు రంగనాథ్. తెలంగాణలో పెండింగ్ ఛలాన్లపై పోలీస్ శాఖ ఇచ్చిన బంఫర్ ఆఫర్ కు రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. 650 కోట్ల రూపాయలకు పైగా విలువైన పెండింగ్ ఛలాన్లు క్లియర్ అయ్యాయని చెప్పారు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్. రాయితీ పోనూ 190 కోట్లు వసూలైనట్లు తెలిపారు. ఇప్పటి వరకు కోటి 85 లక్షల ఛలాన్లు క్లియర్ చేశారని.. రోజుకు ఏడు నుండి పది లక్షల పెండింగ్ చలాన్లను చెల్లిస్తున్నట్లు చెప్పారు రంగనాథ్. రాయితీ ఆఫర్ మార్చి 31 వరకు మాత్రమేనని స్పష్టం చేశారు. పెండింగ్ ఛలాన్లు ఉన్నవారు రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాయితీ గడుపు పొడిగింపు ఆలోచన లేదని స్పష్టం చేశారు. 15 వందల కోట్ల విలువ చేసే ఛలాన్లు పెండింగ్ ఉన్నాయని.. 60 నుండి 70 శాతం క్లియర్ అవుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు రంగనాథ్.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం యుద్ధభేరి మహాసభ



హైదరాబాద్ : రాజ్యాంగ రక్షణ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ పోరాటంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్ లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఏప్రిల్ 9వ తేదీన నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ మహా ప్రదర్శన యుద్ధభేరి మహాసభకు ప్రజలంతా కులమతాలకు అతీతంగా తరలిరావాలని కోరారు.

మనువాద రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎజెండా మీద మన అభిప్రాయాలు తెలిపితే భిన్నాభిప్రాయాలు వస్తాయి మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చిన కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే.. బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు బహుజన రాజ్యాధికారం వస్తది.
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

## రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన యోగి



లక్నో: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ శుక్రవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. విజయవంతంగా ఐదేళ్ల పాలన పూర్తి చేసిన ఒక ముఖ్యమంత్రి వరుసగా రెండోసారి మళ్లీ ప్రభుత్వ పగ్గాలను చేపట్టడం గత 37 ఏళ్లలో ఇదే ప్రథమం. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా స్టేడియంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని మోదీతో సహా కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, సాధుసంతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ చేత గవర్నర్ ఆనంది బెన్ పటేల్ ప్రమాణస్వీకారం చేయించారు. ఉప ముఖ్యమంత్రులుగా బ్రిజేష్ పాఠక్, కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రమాణ స్వీకారం చేశారు. యోగి ఆదిత్యనాథ్ 52 మందిని తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హర్యానా సీఎం ఎల్‌ఎల్ ఖట్టార్, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్, ఆసోం సీఎం హిమాంత బిస్వా శర్మ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూ పేంద్ర పటేల్, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ తదితరులు హాజరయ్యారు. మంత్రులు వీరే...క్యాబినెట్: కేశవ్ ప్రసాద్ మౌర్య (ఉప ముఖ్యమంత్రి), బ్రజేష్ పాఠక్ (ఉప ముఖ్యమంత్రి), సూర్య ప్రతాప్ షాహి, సురేష్ కుమార్ ఖన్నా, స్వతంత్ర దేవ్ సింగ్, బేబీ రాణి మౌర్య, లక్ష్మీనారాయణ చౌదరి, జయవీర్ సింగ్, ధర్మపాల్ సింగ్, నంద్ గోపాల్ గుప్తా, భూపేంద్ర సింగ్ చౌదరి, అనిల్ రాజ్‌భర్, జితిన్ ప్రసాద, రాకేష్ సచన్, అరవింద్ కుమార్ శర్మ, యోగేంద్ర ఉపాధ్యాయ్, ఆశిష్ పటేల్, సంజయ్ నిషద్.సహాయ మంత్రులు (ఇండిపెండెట్ చార్జి)నితిన్ అగర్వాల్, కపిల్ దేవ్ అగర్వాల్, రాజేంద్ర జైశ్వాల్, సందీప్ సింగ్, గులాబ్ దేవి, గిరీష్ చంద్ర యాదవ్, ధర్మవీర్ ప్రజాపతి, (మిగతా 2లో..)

# రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన యోగి

(మొదటి పేజీ తరువాయి)

అసిం అరుణ్, జేపీఎస్ రాథోడ్, దయాశంకర్ సింగ్, నరేంద్ర కశ్యప్, దినేష్ ప్రతాప్ సింగ్, అరుణ్ కుమార్ సక్సేనా, దయాశంకర్ మిశ్రా దయాళు. సహాయ మంత్రులుమయాంకేశ్వర్ సింగ్, దినేష్ ఖటీక్, సంజీవ్ గాండ్, బల్దేవ్ సింగ్ ఒలేఖ్, అజిత్ పాల్, జశ్వంత్ సైని, రాంకేష్ నిషద్, మనోహర్ లాల్ మన్ను కోరి, సంజయ్ గాంగ్వార్, బ్రిజేష్ సింగ్, కేపీ సింగ్, సురేష్ రహి, సోమేందర్ తోమర్, అనూప్ ప్రధాన్ వాల్మీకి, ప్రతిభా శుక్లా, రాకేష్ రాథోర్ గురు, రజనీ శర్మ, సతీష్ శర్మ, డానిష్ అజాద్ అన్సారీ, విజయ్ లక్ష్మీ గౌతమ్.

## నాగభూషణంను సన్మానించిన చైర్మన్ ప్రదీప్ రెడ్డి



తల్లాడ, మార్చి 25 (ప్రజాపాలన న్యూస్): ఖమ్మం డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంను కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి శుక్రవారం సన్మానించారు. డీసీసీ బ్యాంక్ ద్వారా ఇతర దేశాలలో చదువుకునేందుకు లోన్ సౌకర్యం కల్పించిన నాగభూషణంను విద్యార్థుల తల్లిదండ్రులు, కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల కాలంలో పలువురు విద్యార్థులు డి సి సి బి లో లోన్ సౌకర్యం పొంది విదేశాలకు వెళ్లారు. అనంతరం ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి బ్యాంకు నిబంధనల ప్రకారం ఎప్పుడు సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో తోటివారికి సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజా పాలన, కొడంగల్ ప్రతినిధి, (మార్చి 25):లి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన కొడంగల్ మండల పరిధిలోని అంగడి రైచూర్ గేటు శివారులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. కొడంగల్ ఏఎస్ఐ బాలకిషన్ తెలిపిన వివరాల మేరకు...మండల పరిధిలోని చిన్న నందిగామకు చెందిన టీ. అబ్బలప్ప (35) గురువారం తన బామ్మర్ది కుమారుడి జన్మదిన వేడుకల నిమిత్తం ఏపీ 22 ఎల్ 5948 నెంబరు గల ద్విచక్ర వాహనంపై దౌల్తాబాద్ కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో సొంత గ్రామానికి వస్తుండగా అంగడి రాయిచూర్ గేటు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య టీ.సావిత్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# సమావేశమైన పార్స్ కడప పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ



కడప(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనుల రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు దూసుకుపోతున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కడప పార్లమెంట్ నియోజకవర్గ రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు ఈ సమావేశానికి కి పార్స్ కేంద్ర కమిటీ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు, కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మీ, సిడబ్ల్యూసి పార్స్ మెంబర్ గుంజి నరసింహ రావు, పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంటు డా.పి.పరమశివన్,పార్స్ ఏపీ వైస్ స్టేట్ వైస్ ప్రెసిడెంటు నమ్మి అప్పారావు, కడప పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గూడూరి సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ బీసీలను ముఖ్యమంత్రి చేయాలనే సంకల్పంతో, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,రిజర్వేషన్ల కంటే రిప్రజెంటేషన్లు ముఖ్యమన్న పార్స్ లక్ష్యాలను సభ్యులకు వివరించారు. కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ 7 కులాలతో ప్రతీ మండలాల వారీగా, జిల్లాల వారీగా కమిటీ లను వేసి పార్స్ సభ్యత్వం పెంచాలని సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బహుజన నాయకులు పాల్గొన్నారు

## పార్స్ మైదుకూరు నియోజిక వర్గం తాపీ మేస్త్రి కార్మికుల సంఘం అధ్యక్షులు గా బుక్కే భీమా నాయక్



మార్చ్ 25 ప్రజాపాలన ప్రతినిధి :పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ మైదుకూరు నియోజిక వర్గ తాపీ మేస్త్రి కార్మికుల సంఘం అధ్యక్షులు గా బుక్కే భీమా నాయక్ నియమితులయ్యారు.ఈ మేరకు మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు గాలిసాహెబ్ మహబూబ్ షరీఫ్ , బుక్కే భీమా నాయక్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలా రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలా నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. బుక్కే భీమా నాయక్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## మన ఊరు - మన బడి లో పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన



మంచిర్యాల బ్యూరో, మార్చి 25, ప్రజాపాలన :విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరాలను గుర్తించి సౌకర్యాలు కల్పించే విధంగా పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు – మనబడి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ మన ఊరు– మన బడి కార్యక్రమంలో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనపు తరగతి గదులు, త్రాగునీరు, మరుగు దొడ్లు, ప్రహరీ గోడ ఇతరత్రా పనులు చేపట్టాలని, పనుల అంచనా ప్రతిపాద నలను సిద్ధం చేసి పరిపాలన అనుమ తుల కొరకు ఉపాధి హామీ పథకం సాఫ్ట్వేర్ లో పొందుపరచాలని సూచించారు. పాఠశాలల సుందరీకరణ, పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పనులు చేపట్టాలని, మన ఊరు– మన బడి కార్యక్రమానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి జిల్లా అధికారులలో మన ఊరు – మన బడి కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో జిల్లాలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఉపాధిహామీ పథకంలో పాఠశాలల్లో వంటశాలలు, ప్రహరీగోడ, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం, మరమ్మత్తుల పనులపై క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన సభ్యుల కుటుంబాలను ఆదుకోవడానికే వికెఎస్ పథకం



మంచిర్యాల బ్యూరో, మార్చి 25, ప్రజాపాలన : వాసవీక్లబ్ అంతర్జాతీయ స్థాయిలో తమ సంస్థలో సభ్యులుగా ఉన్న వారి మరణానంతరం కూడా వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో వాసవీ కుటుంబ సురక్షా పథకం (వికెయస్పీ) ను ప్రవేశపెట్టి ఎంతో మంది సభ్యుల మరణానంతరం వారి కుటుంబసభ్యులను ఆర్థికంగా ఆదుకుంటుందని వి 107 ఎ జిల్లా గవర్నర్ బాల సంతోష్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల వాసవీక్లబ్ సభ్యులు కొత్త శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆయన సతీమణి కొత్త మాధురికి వికెయస్పి పథకం ద్వారా వచ్చిన ఆరు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అలాగే గత సంవత్సరం మరణించిన వాసవీక్లబ్ సభ్యుడు ద్రాక్షపల్లి కోటయ్య సతీమణి ద్రాక్షపల్లి వెంకటలక్ష్మికి మలిదశగా వచ్చిన 74,200 రూపాయల చెక్కును కూడా ఆయన అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ బాల సంతోష్ మాట్లాడుతూ, వాసవీక్లబ్ అంతర్జాతీయ స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే వాసవీక్లబ్ సభ్యులకు సభ్యుల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మరణానంతరం వారి కుటుంబ సభ్యులకు బీమా డబ్బులు చేరేలా నానవీ కుటుంబ నురక్షా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా మంచిర్యాలలో ఇప్పటికి ముగ్గరికి, జిల్లా వ్యాప్తంగా ఐదుగురు సభ్యులకు వికెయస్పి పథకం ద్వారా వారి కుటుంబాలకు బీమా డబ్బులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో వానవీక్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు రేణికుంట్ల శ్రీనివాస్, అంతర్జాతీయ ఉపాధ్యక్షులు కటుకం హరీష్, ముక్తా శ్రీనివాస్, వికెయస్పి జిల్లా ఇంచార్జి అప్పాల శ్రీధర్, క్యాబినెట్ కార్యదర్శి బోనగిరి వేణుగోపాల్, కోశాధికారి పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కొండా చంద్రశేఖర్, రీజియన్ చైర్మన్ వుత్తూరి రమేష్, కార్యదర్శి నాగిశెట్టి శ్రీనివాస్, జోన్ చైర్మన్లు కాచం నతీష్, నాగిశెట్టి జ్యోతి, వానవీక్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, కోశాధికారి మల్యాల శ్రీనివాస్, వనితాక్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి ధనలక్ష్మి, కార్యదర్శి గంప వాసవి, కోశాధికారి కటుకం సునీత, సభ్యులు కొత్త కృష్ణ, ఏర్రం వెంకటేశ్. తనుకు శ్రీనివాస్, రావికంటి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

**బీసీ యువజన సంఘం కలెక్టరేట్ ముట్టడి**

**ఆర్డీఓ కదం సురేష్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా, మార్చి 25 , ప్రజాపాలన, ప్రతినిధి : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ ఆదేశాల మేరకు, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి, ధర్నా నిర్వహించి, అనంతరం ఆర్డీఓ కదం సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బీసీ స్టడీ సర్కిల్ లేకపోవడంతో నిరుద్యోగ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. డిగ్రీలు పూర్తి చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు జిల్లాలో ప్రభుత్వ స్టడీ సర్కిల్ లేక పోవడంతో, హైదరాబాద్,వరంగల్, కరీంనగర్, లాంటి ప్రాంతాలకు వెళ్లి వేలకు వేలు డబ్బులు వేయించి కోచింగ్ తీసుకునే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలు ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. మూడు రోజులలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయలేకపోతే బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు ప్రధాన కార్యదర్శి నాగరాజు, మిట్ట తిరుపతి, మారుతి పటేల్, ప్రశాంత్,తరుణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ డీఈ ఇంట్లో నోట్ల కట్టలు..

(మొదటి పేజీ తరువాయి)

ఎట్లా దొరికారంటే..

లీవ్ రెగ్యులరైజ్ చేసేందుకు ఓ లైన్‌మన్ నుంచి లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ డీఈ, యూడీసీ, జేవోలు రెడ్ హ్యాండెడ్?గా పట్టుబడ్డారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ట్రాన్స్‌కో ఆఫీసులు మొన్న జరిగింది. అయితే మిర్యాలగూడ లోని రెడ్డికాలనీ లైన్‌మన్‌గా గుంటూరు శ్రీనివాస్ పనిచేస్తున్నాడు. తన కుమారుడికి హెల్త్ బాగా లేని కారణంగా 2004 నవంబరు 23నుంచి సెలవుపై వెళ్లాడు. తిరిగి 2005 నవంబరు 14న పాలకవీడు లైన్?మెన్?గా విధుల్లో చేరాడు. అయితే 350 సెలవు రోజుల లీవ్ రెగ్యులరైజేషన్ తో పాటు, ఇంక్రిమెంట్లు, లీవ్ పీరియడ్‌కు సంబంధించిన రూ.7 లక్షల ఎరియర్స్ ఇస్తూ పదోన్నతి కల్పించాలని శ్రీనివాస్ డీఈకి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు డీఈ మురళీధర్రెడ్డి, యూడీసీ లతీఫ్, జేవో దామోదర్ రూ.7 లక్షల లంచం డిమాండ్ చేశారు.

వారంతా పట్టుబడ్డారిలా..

అయితే ఆ మొత్తాన్ని మూడు విడతలుగా చెల్లిస్తేనే ఫైల్ కదులుతుందని తెగేసి చెప్పారు అధికారులు. దీంతో శ్రీనివాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు మొదటి విడతగా రూ.2లక్షల నగదుతో డీఈ చాంబర్‌కు వెళ్లాడు. అక్కడ మురళీధర్‌రెడ్డి. లతీఫ్, దామోదర్‌తో కలిసి డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు.

కాగా, ఈ దాడిలో పట్టుబడ్డ అధికారుల ఇళ్లలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. నల్లగొండ, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాల నుంచి వచ్చిన 45 మంది అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించారు. హైదరాబాద్‌లో మురళీధర్‌రెడ్డికి చెందిన ఇంట్లో, నల్లగొండలోని లతీఫ్, దామోదర్ ఇళ్లలో సోదాలు చేసినట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

# యుద్ధాన్ని విరమించనున్న రష్యా..!

(మొదటి పేజీ తరువాయి)

యుక్రెయిన్‌లోని డాన్ బాస్ వరకు వున్న ఏరియా రష్యా ఆధీనంలోకి వెళుతోంది. ఆ తర్వాత ఆ ఏరియాకు స్వతంత్రం ప్రకటిస్తూ.. దాన్ని గుర్తించాలంటూ యుక్రెయిన్ ప్రభుత్వం ముందు షరతు విధించే యోచనలో రష్యా వున్నట్లు తెలుస్తోంది. ఈ షరతు అంగీకరించడంతోపాటు.. నాటో సభ్యత్వ ప్రయత్నాలను శాశ్వతంగా వదిలేస్తే నే సైనిక దాడులను ఆపాలని పుతిన్ భావిస్తున్నట్లు రష్యన్ మీడియా అంచనా వేస్తోంది. ఇంకోవైపు యుక్రెయిన్‌పై రష్యా సేనలు పలు చోట్ల విరుచుకుపడుతున్నాయి. కీవ్, ఖార్కీవ్, మరియుపోల్‌లో క్షిపణులు, బాంబు దాడులు చేస్తున్నాయి. మరియుపోల్‌లో ఓ థియేటర్‌పై జరిపిన బాంబు దాడిలో 300 మంది మరణించినట్లు తెలుస్తోంది. యుక్రెయిన్ వ్యూహాత్మక ఓడరేవు నగరమైన మరియుపోల్‌లో వందల మంది ఆశ్రయం పొందుతున్న థియేటర్‌పై గత వారంలో రష్యా జరిపిన దాడుల్లో 300 మంది మృతిచెంది ఉంటారని వార్తా కథనాలు వచ్చాయి. మరియుపోల్‌లోని ఓ డ్రామా థియేటర్‌పై రష్యా జరిపిన దాడిలో సుమారు 300 మంది ప్రాణాలు కోల్పోయినట్టు ప్రత్యక్ష సాక్షులు కూడా తెలిపారు. నెలరోజులుగా యుక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో లక్షలాది మంది ప్రజలు తాగునీరు, ఆహారం దొరక్క ఆకలితో అలమటిస్తున్నారు. రష్యా బలగాల షెల్లింగ్ దాడులతో బిక్కుబిక్కుమంటున్నారు. చిన్నారులు, మహిళల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. యుక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కొనసాగుతోంది. రాజధాని కీవ్‌తో పాటు పలు నగరాలపై రష్యా క్షిపణి దాడులు కొనసాగుతున్నాయి. ఇస్కంధర్ మిస్సైల్స్‌ను తాజాగా ప్రయోగించింది రష్యా. నాటో వార్నింగ్‌ను లైట్‌గా తీసుకున్న పుతిన్ దాడులను రెట్టింపు చేయాలని రష్యా సైన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియో పేర్కొంది. ఇంకోవైపు అమెరికా అధ్యక్షుడు బైడెన్ పోలండ్ పర్యటన ఆసక్తికరంగా మారింది. యుక్రెయిన్ సరిహద్దుకు కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలండ్ సిటీకి చేరుకున్నాడు బైడెన్. ఈ పర్యటన రష్యాను మరింత ఆగ్రహానికి గురి చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. తమను కవ్విస్తే అణుయుద్ధం తప్పదని రష్యా ఇప్పటికే హెచ్చరించింది. ఈనేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ యూరప్ పర్యటన మరింత హీట్ పుట్టిస్తోంది. మూడో ప్రపంచ యుద్ధంగా మారే ప్రమాదముందా అన్న టెన్షన్ నెలకొంది. రష్యా అణు యుద్ధం బెదిరింపులతో.. యుక్రెయిన్‌కు మద్దతుగా నాటో దళాలను మోహరించారు. తూర్పు భాగానికి 40 వేల మంది నాటో సైనికులు చేరుకున్నారు. రష్యా బలగాలకు తోడుగా చెచెన్ ఫైటర్స్ కూడా పలు నగరాల్లో యుక్రెయిన్ సైన్యంపై దాడులు చేస్తున్నారు. మరియుపోల్‌లో ఓ బిల్డింగ్‌లో ఉన్న ఉక్రెయిన్ సైనికులపై చెచెన్ ఫైటర్స్ మెరుపుదాడి చేశారు. ఇప్పటిదాకా ఒక ఎత్తు..ఇక నుంచి మరో ఎత్తు..ఎన్.. యుక్రెయిన్–రష్యా యుద్ధం మొదలై నెల పూర్తయింది. అయితే ఇప్పటివరకు రష్యా పెద్దగా సాధించిందేమీ లేదు. ఈ పరిస్థితుల్లో మరింత ఉక్రోషంతో విచ్చలవిడిగా భీకర దాడులు చేస్తోంది. సూపర్ పవర్‌ఫుల్ బాంబులతో విరుచుకుపడుతోంది. అదేసమయంలో రష్యా సేనల్ని యుక్రెయిన్ బలగాలు దీటుగా ప్రతిఘటిస్తున్నాయి. ఇప్పటివరకు 16 వేల 100 మందికి పైగా రష్యన్ సైనికుల్ని మట్టుబెట్టినట్టు యుక్రెయిన్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. దీంతో పాటు 561 యుద్ధ ట్యాంకులు, 1625 సాయుధ శకటాలు, 115 యుద్ధ విమానాలు, 125 హెలికాప్టర్లతో పాటు భారీగా యుద్ధ సామగ్రిని ధ్వంసం చేసినట్టు ప్రకటించుకుంది. యుక్రెయిన్ రాజధాని కీవ్‌లో అత్యంత భయంకర, దయనీయ పరిస్థితి నెలకొంది. కీవ్‌పై పట్టుకోసం సర్వశక్తులూ ఒడ్డుతోంది రష్యా. నెల రోజులుగా అస్త్రశస్త్రాలు ప్రయోగిన్తున్నా.. కీవ్‌ను చేజిక్కించుకోలేకపోయింది. రష్యన్ దళాలను తీవ్రంగా ప్రతిఘటిస్తోంది యుక్రెయిన్ ఆర్మీ. ఆ ఉక్రోషంతో పాటు పశ్చిమ దేశాలు జెలెన్‌స్కీ సేనకు సాయం చేస్తున్నాయని రగిలిపోతున్న రష్యా..దాడులను మరింత ముమ్మరం చేసింది. కీవ్ నగరాన్ని వీడుతున్న శరణార్థుల ట్రైన్ పైనా బుల్లెట్ల వర్షం కురిపిస్తోంది. లేటెస్ట్‌గా కీవ్ నుంచి ఇవనో ఫ్రాంక్విస్క్ నగరానికి వెళుతున్న రైలుపై దాడి చేశాయి. ఈ ఘటనలో 3 బోగీలు ధ్వంసమయ్యాయి. ఐతే రైలు లోకో పైలట్ సాహసోపేతంగా ముందుకు తీసుకెళ్లి.. షెల్లింగ్ నుంచి బయటపడేశాడు. ఇంకోవైపు యుక్రెయిన్‌లో యుద్ధం ముగించాలని రష్యాపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోంది. జీ7, జీ20 కూటముల నుంచి కూడా రష్యాను బహిష్కరించాలన్న డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. మరోవైపు రష్యా వేల సంఖ్యలో సైనికులతో పాటు భారీగా ఆయుధాలను కూడా కోల్పోతోంది. ఈ నేపథ్యంలో యుక్రెయిన్‌పై వార్‌కు ముగింపు పలికేందుకు రష్యా సన్నాహాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. మే 9న యుద్ధాన్ని ముగించే అవకాశమున్నట్టు యుక్రెయిన్ ఆర్మీ అంచనా వేస్తోంది. నాజీ జర్మనీపై విజయం సాధించిన రోజుగా రష్యాలో మే 9న విజయోత్సవ్ జరుపుకుంటారు. ఆ రోజునాటికి యుద్ధం ముగియాలని రష్యన్ బలగాలకు అధ్యక్షుడి నుంచి సమాచారం వచ్చినట్టు తెలుస్తోంది. ఈలోగా టార్గెట్ పూర్తి చేయాలని తన సైన్యానికి ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.

## చదువులయ్యకు ఆర్థిక చేయూత



వికారాబాద్ బ్యూరో 25 మార్చి ప్రజాపాలన : బాల్యంలో అమ్మానాన్నల ఆప్యాతను దూరం చేసిన విధి. అమ్మానాన్నలను కోల్పోయి పుట్టెడు దుఃఖం లో ఉన్నాడు. అనాథగా మారిన చిన్నారిని ప్రభుత్వ వసతి గృహం అక్కున చేర్చుకుంది. దుఃఖాన్ని దిగమింగుతూ మొక్కవోని ధైర్యంతో చదువులో రారాజయ్యాడు. వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన అఖిలేష్ ఉత్తరాఖండ్ రాష్ట్రములోని ఐసీఎఫ్ఐ బిజినెస్ స్కూల్ లో అడ్మిషన్ సాధించాడు. ఉన్నత చదువులమ్మ ఒడికి చేరాలంటే ఆర్థిక పరిస్థితులు ఆటంకంగా మారాయి. సాయం చేయండి చదువుకుంటా పలు దినపత్రికలలో ప్రచురితమైన వార్తకు స్పందించి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్ల నందు రూ.20,000 అందజేశారు. అనాథ అఖిలేష్ హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ లో ఉంటూ చదువుకుంటున్నారు. డిగ్రీ పూర్తి అయిన అనంతరం జాతీయ స్థాయి పరీక్షలో ప్రతిభ కనబర్చడంతో ఉత్తరాఖండ్ రాష్ట్రములో ఐసీఎఫ్ఐ బిజినెస్ స్కూల్ లో అడ్మిషన్ సాధించాడు. కోర్స్ చదివేందుకు రూ.80,000 అడ్మిషన్ కోసం అవసరం కాగా, కోర్స్ పూర్తి చేయడానికి రూ.9 లక్షల వరకు ఖర్చు అవుతుందని దిగులుపడుతున్నాడు. టీఆరెస్ పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు వడ్ల నందు దృష్టికి తీసుకురావడంతో వారి బంధువులను పిలిచి చదువు కోసం రూ. 20,000 ఆర్థిక సహాయం చేశారు. దీనికి వడ్ల నందుకు గొట్టిముక్క ఎంపిటిసి గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామానికి చెందిన రమాదేవి కి 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం నాడు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోమాస శ్రీనివాస్ , తాళ్లగురిజాల, లంబడితాండ, సర్పంచ్ లు రంజిత-వెంకటేష్ గౌడ్, రాయమల్లు , మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

## సింగరేణి సమస్యలను పరిష్కరించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్**



మంచిర్యాల టౌన్, మార్చి 25, ప్రజాపాలన: సింగరేణి సమస్యలను పరిష్కరించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని శుక్రవారం రోజు న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, అదిలాబాద్ ఎంపీ సొయం బాపు , మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్, నస్పూర్ పట్టణ అధ్యక్షులు అగల్ డ్యూటీ రాజు ఢిల్లీలో కలిసి సింగరేణి సమస్యల పై కేంద్ర మంత్రి కి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ వివరాలు తెలుపుతూ సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారని ఆయన అన్నారు. కోల్ ఇండియా అయినా సింగరేణి అయినా దేశంలో కొత్త కోల్ బ్లాక్స్ ఇచ్చే విధానం ఒకటే అని అన్నారు. ఆలోకేషన్ పద్ధతిలో 14 శాతం రాయితీ కట్టడం కంటే వేలంపాటలో పాల్గొని సింగరేణి కేవలం 4-4.5 శాతనికి ఈ కోల్ బ్లాక్స్ పొంది సింగరేణి లాభాలు ఇంకా పెంచుకోవచ్చు అని అన్నారు. ఒరిస్సాలో వేలం లో పాల్గొన్న సింగరేణి సంస్థ తెలంగాణ లో ఎందుకు పాల్గొనడం లేదు అని అన్నారు. సింగరేణి లో జరుగుతున్న అవినీతిని పై విచారణ జరిపించాలని కేంద్ర మంత్రిని కోరామని తెలిపారు.

## కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు మొదటిగా లక్షా ఒక్క రూపాయి విరాళం అందజేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



ప్రజాపాలన మార్చి 26 శేరిలింగంపల్లి న్యూస్ :నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తన వంతు సహకారం గా ?.1,00,001/- (లక్షా ఒక్క రూపాయిను) ఎన్టీఆర్ నగర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు బి విటల్ కి అందజేశారు. ఈ సందర్భంగా వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ దేవస్థానం ఏర్పాటుకు ఆర్థికంగా సహకరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు .గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి గుడి నిర్మిస్తున్న ఆలయం వల్ల గ్రామ వాసులకు మంచి జరగాలని కోరుకున్నారు. కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు మొదటిగా లక్షా ఒక్క రూపాయి విరాళం ప్రకటించిన గచ్చిబౌలి కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి కి ఎన్టీఆర్ నగర్ తాజ్ నగర్ సోఫా కాలనీ సొసైటీ వారు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు బి విటల్ , ఎన్టీఆర్ నగర్, కోశాధికారి వేణు గోపాల్ రెడ్డి ఎన్టీఆర్ నగర్ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగ సుబ్రహ్మణ్యం , సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు**



ఇబ్రహీంపట్నం మార్చి 25 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద లిఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు శిగ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి లీడర్ పొట్టి రాములు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపునకు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా శుక్రవారం బీజేపీ నిరసనలకు పిలుపునిచ్చిందని ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు ఈరోజు నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. కరెంట్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర ప్రజలపై ఏకంగా 6 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపడం దారుణమన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కరెంటు ఛార్జీల పెంపుపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. పాతబస్తీలో కరెంట్ బిల్లులను వసూలు చేయడం చేతగాని ప్రభుత్వం.. ఆ భారాన్ని సామాన్యులపై మోపడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్‌లకు చెల్లించాల్సిన రూ.48 వేల కోట్ల బకాయిలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. అలాగే డిస్కంలకు వినియోగదారులు చెల్లించాల్సిన కరెంట్ బకాయిలు రూ.17 వేల కోట్లుండగా.. అందులో ప్రభుత్వ శాఖలకు చెందిన బకాయిలే రూ. 12,598 కోట్లు ఉన్నాయన్నారు. వినియోగదారులు చెల్లించాల్సిన బకాయిలు రూ. 4603 కోట్లు కాగా.. అందులో అత్యధికంగా పాతబస్తీకి చెందినవే తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పని తీరు మార్చుకోకుంటే ఇంత కన్నా పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు శివ కుమార్, నరసింహారెడ్డి, ఒబిసి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రావుల మహేష్, ఐలయ్య, శివ కుమార్, జయ బాబు గౌడ్, బూతు అధ్యక్షులు హరి శంకర్ గౌడ్, శ్రీకాంత్, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణ బీసీ జాగృతి కార్యవర్గ కమిటీ నియామకం




మంచిర్యాల టౌన్,మార్చి25,ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా హైటెక్ సిటీలో తెలంగాణ బీసీ జాగృతి మంచిర్యాల పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మంచిర్యాల పట్టణ కార్యవర్గానికి సంబంధించిన, పదవులు ప్రకటించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇచ్చినటువంటి పదవులను బీసీ సంఘం కోసం బీసీ సమాజ హక్కుల కోసం పోరాడాలని అన్నారు. నూతన పదవీ బాధ్యతలు తీసుకున్న కమిటీని ప్రకటించారు. మంచిర్యాల పట్టణ ఉపాధ్యక్షులు బోయిన హరికృష్ణ, బిట్రగుంట రాంబాబు, పట్టణ కోశాధికారి సల్ల విజయ కుమార్, కార్యదర్శి విష్ణుభక్తుల సదానందం, దూలం రాజేందర్ గౌడ్, చింతకింది తిరుపతి, సహాయ కార్యదర్శి గుంటుకు అశోక్, వెన్నంపల్లి రవీందర్, సంయుక్త కార్యదర్శి ముచ్చ కుర్తి భూమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్ముల సుదర్శన్, రంగు అశోక్, ప్రచార కార్యదర్శి కుదురుపాక రవీందర్, పట్టణ కార్యవర్గ సభ్యునిగా రాజేందర్. బి సి సమాజం అభివృద్ధికి అవసరమైన కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మడుపు రామ్ ప్రకాష్, పట్టణ అధ్యక్షులు బొలిశెట్టి లక్ష్మణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్, సంతోష్, సీనియర్ నాయకులు నల్ల తీగల మహేష్, రామగిరి సత్తయ్య, యువ జాగృతి అధ్యక్షులు మంచర్ల సదానందం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి అద్వర్యం లో కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

**రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్**



మంచిర్యాల, టౌన్,మార్చి25, ప్రజాపాలన: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున బిజెపి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ధర్నా నిర్వహించి కేసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా విద్యుత్ ఛార్జీలు పెంచి పేదల డబ్బు దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి దివాళా తీసిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ బిల్లుల పెంచి పేదల పై భారం మోపుతుందని అని అన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ప్రజల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోయిని హరి కృష్ణ, గాజుల ప్రభాకర్, మోటపలుకుల తిరుపతి, జోగుల శ్రీదేవి, మధవరపు వెంకట రమణ రావు, అజ్మీరా బద్రి నాయక్, పట్టి వెంకట కృష్ణ, బొద్దున మల్లేష్, బియ్యాల సతీష్ రావు, బేర రామన్న, వేల్పుల శ్రీనివాస్, చిప్పరీ రాయమల్లు, ఆకుల సంతోష్, రాచకొండ సత్యనారాయణ, అవిడపు రాజబాబు, నాగుల రాజన్న, బల్ల రమేష్,గుర్రాల లావణ్య, పచ్చ స్వప్న రాణి, అర్ ఆర్ణకొండ శ్రీనివాస్, నాగరాజు, బోయినీ దేవేందర్, అమీరిషెట్టి రాజు, పల్లి రాకేష్, హరినాథ్, రెడ్డిమళ్ళ అశోక్, పాంచాల రమేష్, ముడారి శ్రీకాంత్, పచ్చ వెంకటేశ్వర్లు, జాడి సత్యనారాయణ, సాతిని రాజు, అరెందుల శ్రీనివాస్, శివ,దేవి సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్



బెల్లంపల్లి , మార్చి 25, ప్రజా పాలన ప్రతినిధి: గ్రీన్ ఫ్రైడే సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తి లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీని సందర్శించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జక్కుల శ్వేత, మరియు వైస్ చైర్మన్ బి, సుదర్శన్ , కమిషనర్ జె.రజిత లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సీజన్లో మొక్కలు అందరికీ అందించేందుకు, మొక్కలు ఏపు గా పెరిగేందుకు, తగిన చర్యలు తీసుకోవాలని, వాటికి సస్యరక్షణ చర్యలు తీసుకుంటూ, ఎరువులు, మందులు, అందించాలని స్థానిక సిబ్బంది కి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ ఎదుట చలివేంద్రం ప్రారంభం

**ఎంపీపీ అరిగెల మల్లికార్జున్**




ఆసిఫాబాద్ జిల్లా మార్చి 25 (ప్రజాపాలన, ప్రతినిధి) : వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు ఎంతో గొప్పదని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో డాక్టర్ నాగమణి సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని, ఆస్పత్రి ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు ఎంతో సంతోషం అన్నారు. వేసవికాలంలో నీటిని అందించడం ఎంతో సేవ చేయడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమణి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు దళితులకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



జగిత్యాల, మార్చి 25 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ ఎస్ వివిఎల్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ స్థాయి దళిత బంధు లబ్ధిదారుల అవగాహన సదస్సు కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దిశానిర్దేశం చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల ఆర్థిక అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దళిత బంధు పథకం దళితుల ఆర్థిక అభివృద్ధికి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని, దళిత బంధు దళితులకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని, ఎంపికైన అభ్యర్థులు నిబద్ధతతో దూరదృష్టితో కష్టపడి పనిచేసి విజయం సాధించి విజయం సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ పథకంలో లబ్ధి దారులకు పూర్తి స్వేచ్ఛ ఉందని వారికి నచ్చిన యూనిట్లను ఎంపిక చేసుకొని కుటుంబ సభ్యుల సహకారం తీసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు కల్పించిన గొప్ప అవకాశం అని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ములసాపు లక్ష్మి, రాయికల్ మున్సిపల్ ఛైర్మెన్ మొర హన్మాండ్లు, జెడ్పీటీసీ మహేష్, ఆర్డిఓ మాధురి, ఎస్సి కార్పొరేషన్ ఈడి లక్ష్మినారాయణ,మున్సిపల్ కమిషనర్ స్వరుపారాని, ఎంపిడిఓ లు రాజేశ్వరి, స్వరుపారాని, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## పోలీసులు వేధిస్తున్నారని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు

**పరిస్థితి విషమం, వైద్య సహాయం అందిస్తున్న డాక్టర్లు**



బెల్లంపల్లి , మార్చి 25, ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామానికి చెందిన గుర్రం సాగర్, అనే యువకుడు "సూపర్ వాష్ మాల్" హెయిర్ డ్రై మందు తాగుతూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు సెల్ఫీ వీడియో తీసుకున్న సంఘటన శుక్రవారం జిల్లా లో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే ఇదే మండల కేంద్రానికి చెందిన రుకం మహేష్ అనే యువకుడు గత కొద్ది రోజుల క్రితం రైలు పట్టాలపై అనుమానాస్పదంగా మృతి చెందగా ఆ హత్యను తానే చేసినట్లుగా స్థానిక పోలీసులు సి ఐ కే జగదీష్, ఎస్ ఐ కిరణ్ కుమార్ లు కేసులో ఇరికించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అందుకే తాను ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడుతున్నానని ఆయన వీడియో లో ఆరోపించారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి ప్రమాదకరంగా ఉందని మెరుగైన చికిత్స కోసం, అక్కడి నుండి మంచిర్యాలలోని మెడి లైఫ్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే, జగదీష్ ను చరవాణిలో వివరణ కోరగా తాను డ్యూటీలో జాయిన్ అయిన దగ్గర నుండి ఇప్పటివరకు తాను ఆ కేసు విషయంలో ఆయనను అడగలేదని, తన ముఖం కూడా నాకు తెలియదని, కనీసం ఫోన్లో కూడా తనతో మాట్లాడలేదని, ఇలాంటి అసత్యపు, అర్థం లేని, ఆరోపణలు చేయడం తగదని ఆయన అన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన


సంపాదకీయం

శనివారం 26, మార్చి 2022

## కేంద్రంతో కేసీఆర్ ధాన్యం పేచీలు


ముఖ్యమంత్రి కేసీఆర్ వరి ధాన్యం విషయంలో గత కొంతకాలంగా వ్యవహరిస్తున్న తీరు తెలంగాణ రైతాంగాన్ని తీవ్ర గందరగోళంలో పడేసింది. రైతులు తీవ్ర నిరాశకు లోనయ్యే విధంగా ఆయన వ్యవహరిస్తున్నారు. తొలుత 'వరి వేస్తే ఉరే గతి' అన్నారు. ఇకపై యాసంగిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండబోవని, ధాన్యం పండిస్తే కొనాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పుడు మాట మార్చి కేంద్రమే రాష్ట్రంలో పండించిన వడ్లన్నీ కొనుగోలు చేయాలని పేచీ పెడుతున్నారు. నిజాలను పక్కనపెట్టి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఒక ప్రభుత్వాధినేతగా ఉంటూ కేంద్ర మంత్రులను నోటికొచ్చినవిధంగా దూషించడమేమిటి? మొన్నటి వరకు వానాకాలం పంట కొనే నాథుడులేక, పండించిన ధాన్యం వానకు తడిసి మొలకలెత్తుతుంటే ఏం చేయాలో పాలుపోక రైతులు గుండెలు బాదుకున్నారు. ఆరుగాలం చేసిన కష్టం కళ్లముందే ఆవిరై పోతుంటే, తెచ్చిన అప్పులు ఎట్లా తీర్చాలో తెల్వక వరికుప్పలపై పడి ప్రాణాలు వదిలిన దృశ్యాలు ఇంకా కళ్లముందే మెదులుతున్నాయి. యాసంగిలో ఇలాంటి ఘటనలకు చోటు లేకుండా రైతులకు అండగా ఉండాల్సిన ముఖ్యమంత్రి, కేంద్రంపై అక్కసుతో అన్నదాతలను ఉరికొయ్యలకు ఎక్కించేలా చేస్తున్నారు. ఇప్పటికే 'వరి వేస్తే ఉరి' అని చేసిన వ్యాఖ్యలతో పదుల సంఖ్యలో రైతులు ప్రాణాలు తీసుకున్నారు. తాజాగా కేసీఆర్ తన బాధ్యత నుంచి తప్పించుకునే ధోరణితో, కేంద్రమే ధాన్యం కొనాలంటూ వితండవాదం చేస్తున్నారు. అసలేం జరుగుతుందో తెలియక పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడం ఎట్లా అనే భావనతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కేసీఆర్ తన చేతగానితనాన్ని కేంద్రంపై మోపుతున్నారు. ధాన్యం కొనుగోలు చేస్తే, మర ఆడించి, బియ్యంగా మార్చి వాటిని ఎఫ్‌సీఐకి అప్పగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఇదేమీ కొత్తకాదు. గత కొన్ని దశాబ్దాలుగా ఇదే విధానం కొనసాగుతోంది. ఇందుకయ్యే ఖర్చు ప్రతి పైసా కేంద్రమే చెల్లిస్తోంది. రవాణా ఛార్జీలు, గోనె సంచుల ఛార్జీలు, గోదాముల్లో నిల్వ ఛార్జీలు సహా ఈ బాధ్యత నెరవేర్చినందుకు రాష్ట్రానికి కమీషన్ల రూపంలోనూ కేంద్రమే డబ్బులు చెల్లిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా లాభమే తప్ప భారం లేదు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో కనీస మద్దతు ధరను కేంద్రమే చెల్లిస్తోంది. రాష్ట్రానికి వచ్చిన ఇబ్బందేమిటి? కేంద్రమే నేరుగా వడ్లు కొనాలంటూ కేసీఆర్ కొత్త ప్రతిపాదన తీసుకురావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇన్నాళ్లూ రైతు పండించిన ప్రతి వడ్ల గింజా రాష్ట్ర ప్రభుత్వమే కొంటోందని, కేంద్రం పైసా ఇవ్వడం లేదని అబద్ధాలు వల్లించిన కేసీఆర్... వాస్తవాలు ప్రజలకు తెలిసే సరికి... తన బాధ్యత నుంచి తప్పించుకుని, వడ్లను కేంద్రమే కొనాలంటూ కొత్త మెలిక పెడుతున్నారు. వాస్తవానికి వడ్లను కొనుగోలు చేయడంలో ఐకేపీ కేంద్రాలు కీలకం. మార్కెట్ యార్డులు అవసరం. పెద్ద ఎత్తున అధికార యంత్రాంగం కావాలి. ఇవన్నీ రాష్ట్రం పరిధిలోనే ఉన్నాయి. కేంద్రం వద్ద వడ్లను కొనుగోలు చేసేంతటి అధికార యంత్రాంగం ఉండే అవకాశం లేదు. ఇది తెలిసి కూడా కేసీఆర్ వడ్లను కేంద్రమే కొనాలని మెలిక పెట్టడం ఎంత వరకు న్యాయమో విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. ఇదే విషయంపై టీఆర్‌ఎస్‌ను నిలదీస్తుంటే ఏ చేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన కేసీఆర్, పంజాబ్‌లో కొంటున్నప్పుడు ఇక్కడెందుకు కొనడం లేదని ఎదురుదాడి చేస్తున్నారు. పంజాబ్‌లో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే స్వయం ప్రతిపత్తి కలిగిన ఈ కమిటీలే స్వయంగా రైతుల నుండి వడ్లను కొనుగోలు చేస్తాయి. కొనుగోలు చేసి వడ్లను కేంద్రానికి అప్పగిస్తాయి. కానీ ఇక్కడ ఆ పరిస్థితి ఉందా? ఇక్కడ మార్కెట్ కమిటీలు తూతూ మంత్రంగా పనిచేస్తున్నాయి. వాటికి ధాన్యం సేకరించే బాధ్యతను అప్పగిస్తే సేకరించే స్థాయి ఉందా? పంజాబ్ తరహాలో ఇక్కడా వడ్లు కొనాలని చెప్పడం విస్మయం కలిగిస్తోంది. తన చేతగాని తనాన్ని, తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి సీఎం ఆడుతున్న డ్రామా తప్ప అది ఇంకోటి కాదు. ఇక్కడ మరో విషయం చెప్పాలి. 2021%--%22 సంవత్సరానికి గాను ఖరీఫ్, రబీ పంటలకు సంబంధించి ధాన్యం సేకరించి బియ్యంగా మార్చి ఎఫ్‌సీఐకి అప్పగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గత ఏడాది ఒప్పందం జరిగింది. ఈ రెండిటికి నడుమ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా పనిచేయాలని ఆ ఒప్పందంలో స్పష్టంగా ఉంది. మరి ఒప్పందాన్ని తానే ఉల్లంఘించి ఆ ఒప్పందం నుంచి తప్పుకుంటామని చెప్పడం ఎంత వరకు కరెక్ట్? కొనుగోలు కేంద్రాల మూసివేత ఆలోచన ఇప్పటిది కానేకాదు. కేసీఆర్ మనసులో మొదటి నుండి ఉన్న ఆలోచనే ఇది అనడానికి ఎన్నో ఉదాహరణలున్నాయి. కొనుగోలు కేంద్రాలను మూసివేస్తే జరిగేదేమిటి? రైతులు అమాయకులు కదా మిల్లర్లు చెప్పిన రేటుకు ధాన్యం అమ్ముకుంటరు. అప్పుడు మిల్లర్లు వేల కోట్ల రూపాయలు దండుకుంటరు. అందులో నుంచి తాను వాటా దండుకోవచ్చనే దుర్బుద్ధితోనే కేసీఆర్ వారితో కుమ్మక్కయ్యారు. కాబట్టే కొనుగోలు కేంద్రాలు మూసివేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. వరి ధాన్యం పండించే రాష్ట్రాలు చాలా ఉన్నాయి. అక్కడ ఎలాంటి గొడవ లేదు. సాఫీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇక్కడే ఎందుకు గొడవ వస్తోంది? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం 2019-20 సంవత్సరానికిగాను దేశంలో అత్యధికంగా వరి పండించిన రాష్ట్రాల్లో నెంబర్ వన్‌గా పశ్చిమ బెంగాల్ ఉంది. ఆ తరువాత యూపీ నెంబర్ 2, పంజాబ్ నెంబర్ 3, ఏపీ నెంబర్ 4, ఒడిశా నెంబర్ 5 స్థానాల్లో ఉన్నాయి. వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ 6వ స్థానంలో ఉంది. మరి మనకంటే ఎక్కువ పండిస్తున్న రాష్ట్రాల్లో వరి కొనుగోళ్లు సాఫీగా సాగిపోతున్నాయి. ఏ గొడవా లేదు. గొడవ ఇక్కడే ఎందుకు వస్తోంది? మన పొరుగు రాష్ట్రం ఏపీ మనకంటే అధికంగా వరి పండిస్తోంది. ఆర్బీఐ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రం 2019-20లో 76 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తే, అదే ఏడాది ఏపీ 86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించింది. అక్కడ కేంద్రంతో ఏ గొడవా లేదు. మిల్లర్ల ప్రమేయం లేదు. రాష్ట్ర ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ద్వారా రైతుల నుంచి నేరుగా కనీస మద్దతు ధరకే ధాన్యం కొంటోంది. కొన్న ధాన్యంలో, రేషన్ సరఫరాకు అవసరమైన ధాన్యాన్ని ఉంచుకుని మిగిలిన మొత్తాన్ని కేంద్రానికి అమ్ముతోంది. మరి మన ముఖ్యమంత్రి చేస్తోందేమిటి? అసలు తెలంగాణలో వరి పంట సాగు విస్తీర్ణం ఎంత? కేసీఆర్ చూపుతోంది ఎంత? కేంద్రంతో రాష్ట్రం జరిపిన గత 3 సమావేశాల మినిట్స్ చూస్తే జనానికిట్టే అర్థమైతది. మూడు సమావేశాల్లో మూడు రకాల లెక్కలు చూపింద్రు. పంట విస్తీర్ణం, దిగుబడి లెక్కల్లో చాలా తేడా ఉంది. సడన్‌గా సాగు విస్తీర్ణాన్ని డబుల్, ట్రిబుల్ చేసి చూపింద్రు. అధికారులు కూడా సోయి తప్పి ఉన్నరా? లేక పాలనను పూర్తిగా గాలికొదిలేసి గాలి మాటలు చెబుతున్నరా? ఏది కరెక్టు? అందుకే సాగు విస్తీర్ణం, ధాన్యం దిగుబడి లెక్కల వాస్తవాలు తేల్చాల్సిందే. ఇది తేలాలంటే తక్షణమే కేంద్ర బృందం రాష్ట్రాన్ని సందర్శించాలి. తెలంగాణ అధికారులతో కలిసి వాస్తవ సాగు విస్తీర్ణం, ధాన్యం దిగుబడి లెక్కలను ప్రజల ముందుంచాలి. అందుకోసం మేం కేంద్రానికి విజ్ఞప్తి చేసి అధికారుల బృందాన్ని పంపేలా కోరబోతున్నాం. యాసంగిలో పండించే ఏ వెరైటీ ధాన్యమైనా మిల్లింగ్ చేస్తే సగానికిపైగా నూక వస్తుందనే సీఎం మాటలు పచ్చి అబద్ధం. యాసంగిలో సన్న వడ్లు మిల్లింగ్ చేస్తేనే నూక ఎక్కువొస్తది. ఇది నామాటే కాదు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, తెలంగాణ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తూడి దేవేందర్ రెడ్డి వంటి వారు సైతం చెబుతున్న మాట. పోనీ సన్నవడ్లు పట్టిస్తే క్వింటాల్‌కు అదనంగా 10 కిలోల నూక వస్తుందని మిల్లర్లు చెబుతున్నారు. అయినా నష్టమేముంది? ఈరోజు నూకకు సైతం విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. మార్కెట్‌లో గతంతో పోలిస్తే ఇప్పుడు ధర 50 శాతం పెరిగింది. నూకతో రైస్ బ్రాన్ ఆయిల్ తయారు చేస్తున్నారు. రాష్ట్రంలో రైస్ బ్రాన్ ఆయిల్ సంస్థలను ఏర్పాటు చేస్తామని కేంద్రంతో చేసుకున్న ఒప్పందంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు ఆ సంస్థలను నెలకొల్పిన దాఖలాల్లేవు. నూకవల్ల యాసంగిలో రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలకు మించి భారం పడే అవకాశమే లేదు. రైతు బంధు ద్వారా 13 వేల కోట్లు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రైతు సంక్షేమం కోసం రూ. వెయ్యి కోట్లు భరించలేరా?

# అర్ధసత్యాలతో న్యాయం జరిగేనా?



'జనుల వలన తిరస్కృతులు, సంఘానికి బహిష్కృతులు' అయిన బాధాసర్పదష్టుల దుఃఖోపశమనానికి దోహదం చేయడం కంటే కళకు సార్థకత ఏముంటుంది? 'కశ్మీర్ ఫైల్స్'కు చాలాకాలం ముందే 'పర్జానియా' అనే సినిమా వచ్చింది. 2002 గుజరాత్ మతోన్మాద హింసాకాండలో యవ్వనారంభంలో ఉన్న కుమారుడిని కోల్పోయిన ఒక పార్సీ కుటుంబ దుఃఖభరిత గాథకు అద్దం పట్టిన చిత్రమది. జాతీయ అవార్డు పొందిన ఈ సినిమా అహ్మదాబాద్‌లో విడుదలవనున్న తరుణంలో దర్శకుడు రాహుల్ ధోలాకియాకు మల్టిప్లెక్స్ థియేటర్ అసోసియేషన్ నుంచి పిలుపు వచ్చింది. స్థానిక భజ్‌రంగ్‌దళ్ నాయకుడు బాబు భజ్‌రంగి అనుమతిస్తేనే తాము 'పర్జానియా'ను ప్రదర్శిస్తామని ధోలాకియాకు ఆ అసోసియేషన్ స్పష్టం చేసింది. మరి భజ్‌రంగి మహాశయుడు 2002 గుజరాత్ హింసారిరంసలో హంతక మూకలకు నాయకత్వం వహించిన దళపతి. 'పర్జానియా' విడుదల వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు గుజరాత్ ప్రభుత్వం తిరస్కరించింది. దీంతో 'పర్జానియా'ను విడుదల నుంచి ఉపసంహరించుకోవడం మినహా ధోలాకియాకు గత్యంతరం లేకపోయింది. 'సత్యాన్ని' దేశ ప్రజల దృష్టికి తీసుకువచ్చిన సినిమా 'కశ్మీర్ ఫైల్స్' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెచ్చుకున్నారు. అంతేనా? ప్రతి ఒక్కరూ ఆ సినిమాను చూసేలా ప్రోత్సహించాలని తమ పార్టీ ఎంపీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అహ్మదాబాద్‌లో 'పర్జానియా' విడుదలకు అభ్యంతరాలు ఎదురైన సమయంలో మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు మరి. యథార్థాలు ఇబ్బందికరంగా ఉంటాయి. చరిత్ర నుంచి యథార్థాలను ఎవరు తుడిచిపెట్టగలరు? కనుకనే రాజకీయ నాయకులు, వారి మద్దతుదారులు చారిత్రక సత్యాలను ఎదుర్కోలేరు, భరించలేరు. ఈ పచ్చి నిజం అన్ని పార్టీల వారికీ వర్తిస్తుంది సుమా! 1984లో సిక్కుల ఊచకోతపై మీరొక సినిమాను తీయండి. కాంగ్రెస్ పార్టీ సహిస్తుందా? అనేకానేక ఆక్షేపణలతో ఆ సినిమాను తప్పక అడ్డుకుంటుంది. రాజకీయ హింసాకాండకు అద్దం ట్టిన 'బెంగాల్ ఫైల్స్'ను వంగభూమిలో ఎక్కడా ప్రదర్శించే అవకాశమే ఉండకపోవచ్చు. కన్నూర్ రాజకీయ హత్యలపై 'కేరళ ఫైల్స్' తీస్తే ఆ సినిమాను ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఖచ్చితంగా అడ్డుకుని తీరుతుంది. 2002 మారణకాండపై 'గుజరాత్ ఫైల్స్' తీస్తే అది, బీజేపీ పాలిత రాజకీయ విశ్వంలో వెలుగు చూసే ప్రసక్తే లేదని మరి చెప్పాలా? భారతీయ సినిమా చరిత్రలో సెన్సార్ కత్తెరకు ఘోరంగా గురయిన, ప్రదర్శనకు అనర్హమైనవిగా నిషేధానికి గురై అనామకంగా కాలంలోకి జారిపోయిన సినిమాల ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. సృజనాత్మక స్వేచ్ఛకు ప్రభువులు విధించిన పరిమితుల పర్యవసానాలు ఘోరంగా కాకుండా ఘనంగా ఉంటాయా?'కశ్మీర్ ఫైల్స్'కు ఒక ప్రత్యేకత ఉంది. అరుదైన దృష్టాంతాలలో చాలా అరుదైన ఉదాహరణకు అదొక తార్కాణం. ఒక ప్రైవేట్ వ్యక్తి నిర్మించిన 'కశ్మీర్ ఫైల్స్'కు అన్ని విధాల మద్దతునిచ్చేందుకు పాలక రాజకీయ పక్షం రాజ్యాధికారాన్ని అడ్డూ అదుపులేకుండా ఉపయోగించుకోవడమే ప్రత్యేకత. నిజంగా ఈ ప్రోత్సాహం చాలా చాలా అరుదు, సందేహం లేదు. 'కశ్మీర్ ఫైల్స్'కు వినోద పన్ను రద్దు చేశారు. సబ్సిడీ రేట్లపై థియేటర్లను సమకూర్చారు. ఆ సినిమాను చూసేందుకు ప్రభుత్వోద్యోగులకు ఒకరోజు సెలవు కూడా ఇచ్చారు! ఒక పాలక రాజకీయ పక్షం, దాని అనుబంధ సంస్థలు ఒక వాణిజ్య సినిమాను తమ రాజకీయ ప్రయోజనాలకు మద్దతుగా ప్రజానమీకరణకు ఇంతలా ఉపయోగించుకోవడం అరుదుగాక మరేమిటి? ఇలా ఎప్పుడైనా, కనీసం ఇటీవలి కాలంలో జరిగిందా? 'కశ్మీర్ ఫైల్స్'కు రాజ్య వ్యవస్థ తోడ్పాటుతో ప్రభుత్వ ప్రచారానికి, సినిమా కథనాలకు మధ్య విభజన రేఖలు పూర్తిగా చెరిగిపోయాయని స్పష్టమవుతుంది. అయినా 'కశ్మీర్ ఫైల్స్'కు ప్రభుత్వ ప్రాపకం అంతగా లభించడం ఆశ్చర్యకరమా? కానేకాదు. ఎందుకంటే ఆ సినిమా కథ పూర్తిగా, అవును, సంపూర్ణంగా ప్రాబల్య మెజారిటీవాద రాజకీయ భావజాలానికి అనుగుణంగా ఉంది. దేశంలోని ముస్లిం జనాభాను, సరిహద్దులకు ఆవలి ముస్లింలను తమ ప్రధాన 'శత్రువు'గా చూడాలని పురిగొల్పుతున్న రాజకీయ భావజాలమది. 1989-90లో కశ్మీరి పండిట్‌ల హత్యాకాండ, కశ్మీర్ లోయ నుంచి వారి మహా నిర్గమనం ఒక భయానక గాథ. ఈ చరిత్రనే 'అనాగరిక' ఇస్లామిజం వెర్సెస్ 'శాంతి ప్రియ' హిందూ ధర్మంగా ఆ సినిమా చూపించింది. కశ్మీర్‌లో హింసాగ్నులు రగుల్కొన్న సంవత్సరమది. ఆ ఏడాది శీతాకాలం గడ్డకట్టిన చలిలో పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాద బృందాలు కశ్మీరీ హిందువులను ఊచ కోత కోశాయి. ఇప్పుడు ఆ బీభత్సాన్ని 'నవ' భారతదేశ కొత్తతరాల వారికి సినిమా రూపేణా మళ్లీ చూపించడంలో పరమార్థమేమిటి? అందునా మత విభేదాలను మరింతగా తీవ్రతరం చేసిన ఇస్లాం వ్యతిరేక విద్వేష రాజకీయాలతో ఉడికిపోతున్న వర్తమాన భారతదేశంలో ఆ సినిమా కళ పరమార్థాన్ని నెరవేరుస్తుందా? స్వస్థలాల నుంచి గెంటివేతకు గురై సుదూర ప్రదేశాలలోని శరణార్థుల శిబిరాలలో నివశిస్తున్న అసంఖ్యాక కశ్మీరీ హిందూ కుటుంబాలకు 'కశ్మీర్ ఫైల్స్' ఒక భావోద్వేగాత్మక అనుభవం. మనస్సు లోతులలో అణిగిపోయి ఉన్న భావావేశాలను ఒక్కసారిగా బయల్పరిచేందుకు ఆ సినిమా వీక్షణం వారికి దోహదం చేసింది. అంతేకాదు వారి బాధాకర గాథను విశాల ప్రపంచానికి ఆ సినిమా మరింత విపులంగా తెలియజేసింది. జాతీయ ప్రధాన స్రవంతి నుంచి కశ్మీర్ ముస్లింలు దూరమైపోవడంపైనే దృష్టిని నిలిపిన మనం కశ్మీరీ హిందువుల అంతులేని వ్యథల గురించి అంతగా పట్టించుకోలేదన్నది ఒక వాస్తవం. విశాల భారతదేశ పౌరులు కష్టాల్లో ఉన్న తమను ఉపేక్షించడం పట్ల వారు ఎంతైనా మనస్తాపం చెందారు. ముఖ్యంగా వామపక్ష -ఉదారవాద మేధో శ్రేణులు తమ విషాదాలను విస్మరించడం కశ్మీరీ హిందువులకు ఎంతైనా బాధ కలిగించింది. సరే, ఒక సినిమా బాధితులకు దుఃఖోపశమనం కలిగించవచ్చుగానీ అది నిజంగా వారికి న్యాయం చేయగలుగుతుందా? వారి దుర్భర స్థితిగతులలో నిజమైన మార్పుకు దోహదం చేస్తుందా? అంతిమంగా రాజీకి తోడ్పడుతుందా? కశ్మీర్ చరిత్ర జటిలమైనది. రక్త పంకిలమైనది. అటువంటి శోకతప్త చరిత్రను సముచిత సందర్భం, సరైన దృక్కోణం లేకుండా ఒక పక్షపాత రాజకీయ రూపకంగా కుదించడం సబబేనా? కశ్మీర్ లోయ నుంచి పండిట్‌లు పెద్ద ఎత్తున కట్టుగుడ్డలతో సుదూర ప్రాంతాలకు వలస వెళ్ళిపోవడాన్ని విశాల భారతదేశ ప్రజలు విస్మరించడం గర్హనీయం. అయితే ఈ విస్మృతిని, ఎడతెగని కశ్మీర్ అసాధారణ సంక్షోభపు ఇతర అంశాల -ఢిల్లీ, శ్రీనగర్ రాజకీయ కుతంత్రాలు, ఎన్నికల రిగ్గింగ్, రాజ్యవ్యవస్థ దౌష్ట్యాలు, మరింత స్వతంత్ర ప్రతిపత్తికి, ఆ మాటకొస్తే ఆజాదీకి చరిత్రాత్మక డిమాండ్లతో ప్రమేయం లేకుండా, పరిగణనలోకి తీసుకోకుండా ఎలా సరిదిద్దుకోగలం? గత మూడు దశాబ్దాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ, మూడో ఫ్రంట్ ప్రభుత్వాలు అన్నీ కశ్మీరీ పండిట్ కుటుంబాలకు స్వస్థలాలలో పునరావాసం కల్పించడం లేదా వారిని ఊచకోత కోసిన ఉగ్రవాదులను చట్టం ప్రకారం శిక్షించడంలో చాలవరకు విఫలయ్యాయి. ఉదాహరణకు 'ఆజాదీ' నాయకుడు యాసిన్ మాలిక్ విషయాన్నే తీసుకోండి. 1990లో ఒక ఉగ్రవాద దాడిలో వాయుసేనకు చెందిన నలుగురు అధికారులు హతమయ్యారు. ఆ సంఘటనకు సంబంధించి మాలిక్‌పై 2020 సంవత్సరంలో మాత్రమే చార్జిషీట్ దాఖలు చేశారు! ఈ విస్మయకర వ్యవహారం మన నేర న్యాయ-నిర్ణయ వ్యవస్థ గురించి ఏమి చెబుతుంది? కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనూ, బీజేపీ ప్రభుత్వాల హయాంలోనూ జైలులో ఉన్నా, బయట ఉన్నా మాలిక్ కశ్మీర్ చర్చల్లో భాగస్వామిగా ఉంటూ వస్తున్నాడు మరి. 'కశ్మీర్ ఫైల్స్'కు ఎనలేని ప్రోత్సాహమివ్వడం ద్వారా కశ్మీర్ పండిట్‌ల విషయంలో తన వైఫల్యాలను భారత రాజ్య వ్యవస్థ మరింత సులువుగా కప్పిపుచ్చుకోగలుగుతుందని చెప్పవచ్చు. అవును, బీజేపీకి గట్టి మద్దతుదారుడు అయిన వ్యక్తి ఒకరు తీసిన సినిమా 'కశ్మీర్ ఫైల్స్'. 'ఉగ్రవాదిగా ముస్లిం' అనేది దాని ఇతివృత్తం. ఉగ్రవాద దౌష్ట్యాల బాధితులకు న్యాయం సమకూరేందుకు లేదా సంక్లిష్ట కశ్మీర్ సమస్య పరిష్కారానికి దోహదం చేయడానికి బదులుగా ప్రమాదకర అర్ధ సత్యాలను మాత్రమే ఆ సినిమా ప్రచారం చేసింది. కశ్మీరీ పండిట్‌ల కుటుంబాలకే కాదు, ఉగ్రవాదుల దాడులు, ప్రతీకారాత్మక హింసాకాండ మధ్య చిక్కుకుని ప్రాణాలు కోల్పోయిన వేలాది కశ్మీరీలకు, వారి కుటుంబ సభ్యులకు కూడా న్యాయం జరగాలి. దురదృష్టవశాత్తు 1990 అనంతర తరం (ప్రస్తుతం మన దేశ జనాభాలో 1990 సంవత్సరం తరువాత జన్మించిన వారే సగ భాగంగా ఉన్నారు) మన సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీస్తున్న సమస్యల చారిత్రక యథార్థతను తెలుసుకునే విషయమై శ్రద్ధ చూపడం లేదు. సత్యానంతర కాల వక్రీకరణలు, శక్తిమంతమైన జాతీయ వాదం ఆదరణ పొందుతున్న 'నవ' భారతదేశంలో పోటీదాయక ప్రచారానికే ప్రాధాన్యం లభిస్తోంది. ఈ 'నూతన' భారతీయ తరం వారు వాట్సాప్ ఫార్వార్డ్‌లు, సామాజిక మాధ్యమాల సందేశాలు, 60 సెకండ్ల వైరల్ వీడియోల నుంచి మాత్రమే 'వాస్తవాల'ను గ్రహిస్తున్నారు. గాంధీజీపై వెలువడుతున్న పుస్తకాల కంటే గాడ్సేపై వస్తున్న సినిమాలే ఈ 'నవ' భారత్‌కు ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి. ఉధృతమవుతున్న ఇస్లామిక్ తీవ్రవాదం, హిందూ జాగృతి మధ్య చిక్కుకున్న ఈ తరం 'ఇతరుల' పట్ల కరుణ, సహన భావాలతో కాకుండా భయ విద్వేషాలతో కొట్టుకుపోతోంది. శాంతియుత సహజీవనం నెలకొల్పుకునేందుకు సత్సంకల్పులు అయిన కశ్మీర్ ముస్లింలు, కశ్మీర్ పండిట్‌ల పరస్పర కృషిని, 'జాతివ్యతిరేకి' అనే అపనిందను భరించకుండా మీరు ఏ విధంగానైనా రికార్డు చేయగలరా?

## బడి



బాలలు బడికి రావాలి
ఆడుతూ పాడుతూ చదవాలి
చక్కగా పాఠం వినరండి
హాయిగా మీరు ఉండండి

బడి అంటే ఆట పాట
స్నేహితులతో కుస్తీలంట
అందరూ కలిసి తినండి
సంతోషంగా ఉండండి

బడి అంటే విజ్ఞానం
బడి అంటే ఆనందం
బడిలో ఉండు విరుల తోట
పిల్లలందరికి కనువిందంట

భవితను దిద్దే బడి
పిల్లలకు మరో అమ్మ ఒడి
బడి అంటేనే పిల్లల సందడి
మంచిని పెంచే చల్లని సన్నిధి

**యాడవరం చంద్ర కాంత్ గౌడ్**

## అరుణ తారవమ్మా ...



విప్లవాల వీర వనిత మా మల్లు స్వరాజ్యం
తెలంగాణ పోరుబిడ్డ మా మల్లు స్వరాజ్యం
అందుకో జోహార్లు ఐద్వా నాయకురాలా
..
ఇక సెలవంటూ మమ్ము విడిచి నీవు వెళ్లిపోయావా!
భూస్వాముల, భూార్జువాల దాష్టీకాలనెదిరించగ
సాయుధ పోరాటంలో ఆయుధాన్ని పట్టావు
రజాకార్ల రాజ్యంలో ఎదురు తిరిగి నిలిచావు
పేద ప్రజల హక్కులకై పోరుబాట పట్టావు
మార్క్సిస్టుల ఆశయాలు పుణికి పుచ్చుకున్నావు
కడవరకు నీ పయనం ఎన్నో త్యాగాలమయం
అణగారిన ప్రజలకెపుడు నీ బతుకొక ఆదర్శం
విప్లవాల పూతోటలో వికసించిన మందారం
పోరాటాలతో నీకు అలుపెన్నడు లేదమ్మా
దు:ఖసాగరంలో మమ్ము విడిచి వెళ్ళావా అమ్మా
మా కంటికి నీవింక కనిపించక పోయినా
ఎర్రజండలోన అరుణ తారై ఎగిరేవమ్మ
...

**వాడాడ చంద్రశేఖరరావు**

## బాధ్యతలు స్వీకరించిన కె.ఉపేందర్



వికారాబాద్ బ్యూరో 25 మార్చి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారిగా కే.ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన పుష్పలత నల్లగొండ జిల్లాకు బదిలీ కావటంతో ఖాళీ ఏర్పడినందున, వికారాబాద్ జిల్లా పూర్తి స్థాయి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిగా కే.ఉపేందర్ ను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారి యొక్క అభ్యున్నతికి ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అయన తెలియజేసినారు.

## గిరిజన రిజర్వేషన్ల పెంపుకై గవర్నర్ చొరవ తీసుకోవాలంటూ వినతిపత్రం సమర్పించిన గిరిజన విద్యార్థి సంఘం...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్ లను పెంచాలని అసెంబ్లీ లో చేసిన తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయంలో చొరవ తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం గవర్నర్ తమిళ సై కి విన్నవించారు. శుక్రవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసి, వినతి పత్రం సమర్పించారు. అనంతరం గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు వెంకట్ బంజారా మాట్లాడుతూ 2017 లో రాష్ట్ర ప్రభుత్వం చేళ్ళప్ప కమిషన్ సిఫార్సులను అనుసరించి రాష్ట్రం లో ఉన్న గిరిజనుల రిజర్వేషన్ లు వారి జనాభా దామాషా ప్రకారం పెంచాలని ఒక అసెంబ్లీ తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదం కొరకుపంపించారని గుర్తు చేశారు. కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో తమకు గిరిజన రిజర్వేషన్ పెంపుకు సంబందించి ఎటువంటి తీర్మానం అందలేదని పేర్కొన్నరన్నారు. దీంతో అమాయక గిరిజన యువత, విద్యార్థులు తీవ్ర గందర గోళం లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో గిరిజనుల తరపున రాష్ట్ర గవర్నర్ చొరవ తీసుకుని గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేలా కృషి చేయ్యాలని విన్నవించామన్నారు. గవర్నర్ తమిళ సై తమ అవేదన ను అర్థం చేసుకున్నారని, ఈ విషయములో గిరిజనులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలో ఉద్యోగ నియామకాలు చేపడతామని సీఎం ప్రకటించిన నేపథ్యంలో గిరిజన రిజర్వేషన్ లు పెంచక పోతే తమ వర్గాల యువత నష్ట పోతారని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చెయ్యలన్నారు. లేని పక్షంలో పది వేల మంది తో ప్రగతి భవన్ ముట్టడించడం తో పాటు, న్యాయం పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్ రాథోడ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రవీందర్ నాయక్, లోకేష్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే , సంజయ్ కుమార్



రాయికల్ ,మార్చ్ 25 ( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండలం లోని అయోధ్య ,ఉప్పు మడుగు ,కొత్తపేట మూట పెల్లి ,చర్లకొండాపూర్, మైతాపూర్ ,భూపతిపూర్ ఇటిక్యాల ,బోర్న్ పల్లి, జగన్నాథ్పూర్ ,బషీర్ పల్లె ,చింతలూరు గ్రామాలలో సుడిగాలి పర్యటన లాగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సి .ఎం . సహాయనిధి 26 చెక్కులను ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో రాయికల్ మండల జడ్పిటిసి అశ్విని జాదవ్ , మండల ప్రజా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర రావు ,ఆయా గ్రామాల సర్పంచులు జక్కుల చంద్రశేఖర్, బత్తిని రాజేశం, ఆకుల రాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ ,బెక్కెం తిరుపతి ,మండల ఎంపీటీసీలు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# అంబేడ్కర్ ఆశయ సాధనకు బహుజనులంతా ఏకం కావాలి

### ఇండియా ప్రజా బంధు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తాడెం రాజ్ ప్రకాష్

మంచిర్యాల బ్యూరో, మార్చి 25, ప్రజాపాలన:బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ ఆశయ సాధనకు బహుజను లంతా ఏకం కావాలని ఇండియా ప్రజా బంధు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తాడెం రాజ్ ప్రకాష్ అన్నారు. శుక్రవారం నస్పూర్ లోని ఇండియా ప్రజా బంధు పార్టీ మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కనకం శైలజ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు దళిత, బహుజనుల హక్కులు హరిస్తున్నాయని విమర్శించారు. అంబెడ్కర్ రాజ్యంగాన్ని మార్చి మనువాదా విష సంస్కృతి అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే , తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల హక్కులు లేకుండా చేయడానికి కొత్త రాజ్యంగాన్ని రాస్తా అని అంటు న్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాచే భూర్జవ పార్టీల మెడలు వంచి అధికారంలో మన వాటా కోసం బహుజనులంతా అంబెడ్కర్ వారసులు గా ఉద్యమించాలని అన్నారు. ఓట్ల కోసమే దళిత బందు తెచ్చిన కేసీఆర్ ఆ పార్టీ కార్యకర్తలకు పది లక్షలు నగదు అందజేసు కునే కార్యక్రమం చేపట్టారని విమర్శించారు.

**పలువురి కి పార్టీ బాధ్యత లు అప్పగింత**

ఇండియా ప్రజా బంధు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ కి సంబంధించిన కీలక పదవులకు పలువురు నారకులను నియమించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షునిగా గడ్డం సత్య గౌడ్ ని , మంచిర్యాల జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షునిగా మహమ్మద్ జానీ ని , జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షునిగా మొహమ్మద్ హాజీ ని, మంచిర్యాల మండలం అధ్యక్షునిగా బోల్ల మధు కర్ లతో పాటు పార్టీ క్రియాశీల సభ్యులుగా మచ్చ మహేందర్ , షేక్ కలీం లను నిరమించారు. వీరికి నిరమాక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5,00,000 వ్యయం తో ఎమ్మెల్యే సి డి పి ఫండ్స్ తో పార్కు అభివృద్ధి: గాంధీ



శేరిలింగంపల్లి ప్రజా పాలన మార్చి 26 : మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్ప పార్క్ లో పార్క్ అభివృద్ధి కొరకు రూ. 5,00,000 ఐదు లక్షల రూపాయల వ్యయం తో ఎమ్మెల్యే ( సి డి పిఫండ్స్ ) నిధులతో అభివృద్ధి చేయాడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను కాలనీ వాసులకు అందచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాదాపూర్ డివిజన్ సమగ్ర ,సంతులిత అభివృద్ధి లో భాగంగా శిల్ప పార్క్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పార్క్ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ ద్వారా మొత్తము 5,00 ,000 ఐదు లక్షల రూపాయలను మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగినది అని , నిధులు మంజూరు కాగానే పార్క్ ను త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పార్క్ లు కాలనీలలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ను పెంపొందిస్తాయి అని ,పార్క్ లు చిన్న పిల్లలకు ఆడుకోవడానికి, పెద్దలు సేద తిరడానికి, వాకింగ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అని, పార్క్ ల అభివృద్ధి వలన కాలనీ లలో కొత్త శోభను సంతరించుకుంటాయి అని, కాలనీ ల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు .మాదాపూర్ డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే పార్క్ అభివృద్ధికి సహాకరించిన ప్రభుత్వ విప్ గాంధీ కి కాలనీ వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు .ఈ కార్యాక్రమంలో శిల్ప పార్క్ కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, రమణ రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖల**



వికారాబాద్ బ్యూరో 25 మార్చి ప్రజాపాలన : దళిత సంఘాల నాయకుల సహకారంతో జిల్లాలో ఈసారి డా. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్ జీవన్ రాంల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా యస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రాం, డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ సన్నాహక సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా కరోనా మహమ్మారి కారణంగా జయంతి ఉత్సవాలు నిర్వహించుకోలేక పోయామని, ఈసారి ఏప్రిల్, 5 న బాబు జగజీవన్ రాం జయంతిని, ఏప్రిల్, 14 న డా. బి. ఆర్. అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాలను అన్ని దళిత సంఘాల నాయకుల సహకారంతో ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని ఘనంగా నిర్వహించు కుందామని కలెక్టర్ తెలిపారు. దళిత సంఘాల నాయకుల కోరిక మేరకు జిల్లాలో అంబేద్కర్ కాంస్య విగ్రహం, స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. అట్రాసిటీ కేసుల పరిష్కారం కొరకు డిస్ట్రిక్ట్ విజలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కూడా త్వరలో నిర్వహిస్తామని తెలియజేసినారు. ఈ సమావేశంలో జిల్లా యస్సి సంక్షేమ శాఖ అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ, బిసి సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, మత్స్యశాఖ సహాయ సంచాలకులు దుర్గాప్రసాద్, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి తహసీల్దార్ షర్మిల, మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్రలతో పాటు దళిత సంఘం నాయకులు సంగీతం రాజలింగం, పెండ్యాల అనంతయ్య, దేవదాస్, ఆనంద్, కృష్ణ, శివరాజ్, పెద్ది అంజయ్య, యాదయ్య, నర్సిములు, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌లో సెంట్రల్ పార్కు సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గాంధీ



ప్రజా పాలన మార్చి 26 శేరిలింగంపల్లి న్యూస్: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సెంట్రల్ పార్క్ ఫేస్ -1 మరియు ఫేస్ -2 కాలనీ లలో లో పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు జీహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు తో కలిసి పాదయాత్ర చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ పార్క్, ఫేస్ 1, ఫేస్ 2 కాలనీల లో నెలకొన్న డ్రైనేజి సమస్యను త్వరలోనే పరిష్కరించి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతాం అని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని , తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గాంధీ అన్నారు. . కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,సమస్యలను పరిగణలోకి తీసుకోని ,వారి విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేపట్టడం జరిగినది అని, కాలనీలలో క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు,అక్కడికి అక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగినది. అదేవిధంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని, సెంట్రల్ పార్క్ ఫేస్ 1 లోని ఔట్ లెట్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని మరియు . ముఖ్యంగా డ్రైనేజి, మంచి నీరు , రోడ్లు , వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడం జరిగింది అని. సమస్యలపై ప్రభుత్వ విప్ గాంధీ సానుకూలంగా స్పందించి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఈఈ శ్రీనివాస్ ఎఈ సునీల్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ మరియు శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ , తెరాస నాయకులు పద్మారావు, కృష్ణ యాదవ్ ,రమేష్, వేణుగోపాల్, గోపాల్ మరియు సెంట్రల్ పార్క్ ఫేస్-2 అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రమణి శ్రీరామనేని ,సురేష్ ,రామకృష్ణ ,హరినారాయణ ,శ్రీనివాస్ ,ప్రవీణ్ ,సాయి ,వేణు ,రాధా కృష్ణ ,జగన్ మోహన్ రెడ్డి ,సెంట్రల్ పార్క్ ఫేస్ 1 వాసులు రామకృష్ణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## జాఫర్ పల్లి గ్రామ కార్యదర్శి లలిత సస్పెన్షన్

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 25 మార్చి ప్రజాపాలన : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందున పరిగి మండలం, జాఫర్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి " లలిత " ను జిల్లా కలెక్టర్ నిఖిల విధుల నుండి సస్పెండ్ చేస్తూ సంబంధిత జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. శుక్రవారం డి ఆర్ డి ఓ కృష్ణన్, పరిగి ఎంపీడీఓ, ఎంపీవో లు కలిసి జాఫర్ పల్లి నర్సరీని సందర్శించగా, నర్సరీ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందున, డి ఆర్ డి ఓ కృష్ణన్ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ సంబంధిత గ్రామ కార్యదర్శిపై సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేసారు. నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

### దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేద్దాం

ఇబ్రహీంపట్నం మార్చి 25 ప్రజాపాలన ప్రతినిధి :ఈ నెల 28, 29 తేదీలలో జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. మంచాల మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, నోముల, లింగంపల్లి, తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్ , తిప్పాయిగుడ, జాపాల , ఆరుట్ల గ్రామం సర్పంచ్, కార్యదర్శులకు సమ్మె నోటీసు లు ఇవ్వడం జరిగింది. సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పోరేట్లకు అమ్మేస్తున్నదని విమర్శించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి పరిపాలన చేస్తున్నది. మాటల్లో జాతీయత, దేశభక్తి గురించి కబుర్లు చెబుతూ, ఆచరణలో దేశ విధ్వంసకర విధానాలను అమలు చేస్తున్నది.



జాతీయ సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పోరేట్లకు అమ్మేస్తున్నది. గత రెండేళ్ళుగా కోవిడ్ సంక్షోభంతో కార్మికులు, సామాన్య ప్రజల బతుకులు అతలాకుతలమైనా, వాదిని ఆదుకునేందుకు సిద్ధపడక అమానుషంగా వ్యవహరించింది. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచింది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జరుగుతున్న కార్మిక, ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపింది. రాజ్యాంగ బద్ధంగా పౌరులకున్న ప్రాథమిక హక్కులకు సైతం పాతరిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక దేశ విధ్వసంస్కర విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు మరియు ఉద్యోగ సంఘాల జాతీయ ఫెడరేషన్లు దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటిత, వివిధ రంగాల కార్మికులు లక్ష్యంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం తెచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని విధ్వంసం చేసే చర్యలు నిలుపుదల చేయాలని కార్మిక సంఘాలు ముక్త కంఠంతో నినదిస్తున్నాయి. జాతీయ రహదారులు, రైళ్ళు, విద్యుత్ స్టేషన్లు, ట్రాన్స్ మిషన్, చమురు- సహజ వాయివు పైప్లైన్లు, బొగ్గు గనులు, టెలికం టవర్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, ఎఫ్.సి. ఐ గోజాన్లు, క్రీడా మైదానాలతో సహా ప్రజా ఆస్తులన్నింటిని కార్పోరేట్లకు అమ్మేస్తుంది. కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉద్యోగుల భద్రత హక్కులకే కాకుండా దేశ ఆర్థిక స్వావలంభనకే ముప్పు చేస్తున్నాయి. అందుకే మార్చి 28.29 సమ్మె ద్వారా ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయని అన్నారు. అదే విదంగా ఎన్నో త్యాగాలు, రక్త తర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, కార్మిక సంఘాలతో సంప్రదించకుండానే ఏకపక్షంగా 4 లేబర్ కోట్లు మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసింది. ఈ నేపథ్యంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను మరిన్ని ఉధృత పోరాటాల ద్వారా రక్షించుకోవాలి. నాలుగు లేబర్ కోడ్ రద్దు కొరకై సమ్మెరణంలోకి కార్మికులంతా దిగాలని కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మ్రోగించాయని అన్నారు. కావున అన్ని రంగాల కార్మికులు సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అమృత, స్వరూప, కవిత, పారిజాత,జయమ్మ, గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు భాస్కర్, సురేష్, అంజయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలు అభిమానుల తో కలిసి జన్మదిన వేడుకలు: రఘునాథ్ యాదవ్



ప్రజాపాలన మార్చి 25 శేర్లింగంపల్లి న్యూస్ :గురువారం సాయంత్రం జరిగిన బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి కొండాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రఘునాథ్ యాదవ్ జన్మదిన వేడుక అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రఘునాథ్ యాదవ్ అభిమానుల ఆధ్వర్యంలో %వీ౬% యూత్ నిర్వహణలో పుట్టినరోజు కార్యక్రమాన్ని జయప్రదం చేసి అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు అయ్యేలా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు రమేష్ రెడ్డి, అమర్నాథ్ యాదవ్, లడ్డు యాదవ్, మహేష్, ఆంజనేయులు సాగర్, వెంకటేష్, నవీన్ రెడ్డి, అచ్చుత్ రెడ్డి, కొత్తకోట కిరణ్ రెడ్డి, అరవింద్ రెడ్డి. మరియు అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లలో వికలాంగులకు 5 శాతం కేటాయించాలి



ఇబ్రహీంపట్నం మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం లింగంపల్లి గేటు దగ్గర సమీపంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లలో వికలాంగులకు 5 శాతం కేటాయించాలని, సంక్షేమ పథకాల అన్నింటిలో 5 శాతం కేటాయించాలని....ఎం పి ఆర్ డి డిమాండ్. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎం పీ ఆర్ డి నేడు మంచాల్ మండలం మంచాల్ గ్రామంలో వికలాంగుల సమావేశం అశ్వల బాల్ రాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు వికలాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని, కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. వికలాంగుల అవసరాలను గుర్తించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందినాయన్నరు. దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 8 సంవత్సరాల నుండి బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తుంది . రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లలో నిరుద్యోగ వికలాంగుల 4 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే 120 ఉన్న రోష్టర్ పాయింట్ తగ్గించి 50 లోపు తినుకురావలని ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6.51 లక్షల ఆసరా పెన్షన్ లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులు స్వయం ఉపాధి కోసం బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేస్తున్న నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులను అమ్మేయడానికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని, ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా వికలాంగులు రిజర్వేషన్లు కోల్పోతారని తెలిపారు. రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు . సామూహిక ప్రాంతాల్లో బధిరులు, అంధులకు ఉపయోగపడే విధంగా సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించినప్పటికీ అమలు చేయడంలో విఫలం చెందినారు విమర్శించారు. మానసిక వికలాంగుల సంరక్షణ కోసం ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని, పాలకుల నిర్లక్ష్యం మూలంగా వికలాంగులకు అందని ద్రాక్షగా మారుతుందన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్సులు చెల్లించాలని, దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం అమలు చేయాలి. ధ్రువీకరణ పత్రాల మంజూరులో ఒక రాష్ట్రం ఒక్కో విధానాన్ని అనుసరిస్తుందని దేశవ్యాప్తంగా ఒకే విధానాన్ని అనుసరించాలని, వికలాంగుల సమగ్ర అభివృద్ధి కోసం వికలాంగులకు ప్రత్యేక పాలసీని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్చి 10 నుండి 31 వరకు సర్వేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సర్వేలో వచ్చిన సమస్యలపై ఏప్రిల్ 4న అన్ని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 23 ,24 తేదీల్లో కలెక్టర్ కార్యాలయాల వద్ద సామూహిక నిరాహార దీక్ష నిర్వహిస్తున్నామని, 25న కలెక్టరేట్ ముందు మహా ధర్నాల నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం పాపిరెడ్డి ప్రదాన కార్యదర్శి చిర దానయ్య ఉపాధ్యక్షులు వింజమూరి మహిపాల్ రెడ్డి బస్సు పాండురంగా రెడ్డి కోనల మల్లేష్ వెంకట్ రమణ అవ పాండు చంద్రయ్య గ్యరా యదమ్మ పోచమ్మ బాగ్యమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి పాదయాత్రలో పాల్గొన్న నాగా సీతారాములు..

తల్లాడ, మార్చి 25 (ప్రజాపాలన న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కొరకై తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ (పాదయాత్ర) కు శుక్రవారం ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ పాదయాత్రలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు స్వాగతం పలికి వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లామైనారిటీ ఉపాధ్యక్షులు ఎండీ.కరీం పాషా తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**సిపిఐ (ఎంఎల్ )ప్రజాపంథా మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి**



భద్రాద్రి కొత్తగుడెం బ్యూరో(ప్రజాపాలన):57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పింఛన్లు, సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని,రేషన్%అ% కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఆసరా పెన్షన్ లను 5 వేలకు పెంచాలని,సొంత ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా సిపిఐ (ఎంఎల్) ప్రజా పందా మణుగూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం తో పాటు వ్యక్తిగత దరఖాస్తులు కూడా ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్ లు, రేషన్ కార్డులు, సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలని,ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గారు ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వస్తే 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు మంజూరు చేస్తామని,సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని, ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సబ్ డివిజన్ నాయకులు ఎండీ.గౌస్,కురసం.రామకృష్ణ, తిరుపతి, వెంకటేశ్వర్లు,వెంకటేష్, ప్రభాకర్,రాములు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



ఇబ్రహీంపట్నం మార్చి 25 ప్రజాపాలన ప్రతినిధి : కుర్మిద్ద గ్రామంలో ఉపాధికూలీల సమస్యలు తెల్సుకోవడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ. ఈ గ్రామంలో సుమారుగా 100 మంది వరకు 6 నుండి 8వారాలవరకు పనిచేసిన కూలీలకు డబ్బులు ఇవ్వకపోవడం సిగ్గు చేటు కూలీలలు ఎర్రటి ఎండలో పని చేస్తే సకాలంలో డబ్బులురాక పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు తట్టుకోలేక రోజువారీ అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. 2గంటల వరకు పనిచేయాలనే నిబంధన తీసివేయాలి ఉదయం పూట మాత్రమే పని కల్పించాలి. ఫార్మాసిటీ తీసుకున్న భూములల్లో పని కల్పించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 600 రూపాయలు ఇయ్యాలి. సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలి. పేస్లిప్పులు ఇవ్వాలి. మెడికల్ కిట్టు అందు బాటులో ఉండాలి. మేట్లకు పారి తోసికం 6 రూపాయలు ఇయ్యాలి. పనిముట్లు గడ్డపార. తట్ట. పార. ప్రతి కుటుంబానికి ఇవ్వాలి. మస్టర్ తెలుగులో ఇంటి పేరుతో ఉండాలి. దరఖాస్తు చేసుకున్న ప్రతి కూలికి రషీదు ఇవ్వాలి .కూలీలపట్ల ప్రభుత్వ తీరు మార్చుకొని వారి సమస్యలన్నీ పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎం జంగయ్య టిఎ.మాణిక్యం. ప్రభూ. ఆంజనేయ. తదితరులు పాల్గొన్నారు అనంతరం కూలీలా కమిటీ వేయడం జరిగింది. 1) అధ్యక్షులు. ఎం బాలమ్మ. ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యదర్శిగా పి కృష్ణ . సహాయ కార్యదర్శకులుగా దండే పద్మ తెలుగామల్ల శేఖర్ ఉపాధ్యక్షులుగా జక్కుల కవిత మూలి పుష్ప కమిటీ సభ్యులు పి వజ్రమ్మ ఎం సత్తయ్య బాలమణి ఎన్ జయరాములు పి చెన్నయ్య శ్రీనివాస్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## కబ్జా కోరల్లో చిక్కుకున్న భూమిని పేదలకు పంచాలి



ఇబ్రహీంపట్నం మార్చి25 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల్ పరిధిలోనితట్టి అన్నారం గ్రామంలో సర్వే నెంబర్ 127/2లో ప్రభుత్వ భూమిని బయటకు తీయాలని సర్వే చేస్తున్న సందర్భంగా కబ్జాదారులకు గ్రామ ప్రజలకు ఉద్రిక్తత మధ్యలో సర్వే, భారీగా ప్రభుత్వ భూమి వెలికితీత,ఒక గజానికి 50 వేల చొప్పున విలువచేసే భూమిలో ప్రభుత్వ భూమి వెళ్ళేటప్పటికి, కబ్జాదారులో, బుగులు పట్టుకుంది, ఎట్లాగో రక్షించుకోవాలని, ప్రజా ప్రతినిధుకు, అధికారులకు, మోర పెట్టుకొని, ఎట్లాగు ఆ భూమిని రక్షించుకోవాలనే పట్టుదలతో, ఖర్చు పెట్టినా సరే పెద్ద పెద్ద వారిని పట్టుకొని వదిలేది లేదని ధీమాతో ఆవేదనతో ఉన్నారు, సిపిఎం పార్టీ అండతో ఎంత పెద్ద వారు వచ్చిన ప్రభుత్వ భూమిని రక్షించి ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఏర్పుల నరసింహ, బి ఎస్ పి జిల్లా కార్యదర్శి , నల్ల ప్రభాకర్, మునిందర్ రెడ్డి, సర్వయ్య, సుధాకర్, కాజా బిక్షపతి చాలామంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వ భూమిని బయటికి తీయకపోతే ఉదృతం మైన నా పోరాటం చేస్తామని భూమిని వదిలేది లేదని మండల కార్యదర్శి ఇ. నరసింహ అన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ధరలను వెంటనే తగ్గించాలి



బెల్లంపల్లి మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ధరలను, వెంటనే తగ్గించి పేద ప్రజలపై భారం పడకుండా ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బెల్లంపల్లి పట్టణం లోని కాంటా చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం నాడు రాస్తా రోకో, ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ చిప్ప నరసయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ రేగుంట చంద్రశేఖర్, పట్టణ శాఖ కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, మాట్లాడుతూకేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ పేద, మద్య ,తరగతి ప్రజలపై భారం మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో ఎన్నికలు అయిపోగానే కార్పొరేట్లకు మేలు చేయడం కోసం చమురు,నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ, పేద మద్య తరగతి ప్రజలపై భారం మోపారని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రజలు దిన దిన గండంగా జీవితాలు గడుపుతున్నారని, నిత్యవసర వస్తువుల, చమురు ధరలను తగ్గించే వరకు సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో సమర శీల పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సి ఎల్ మందమర్రి ఏరియా కార్యదర్శి దాగం మల్లేష్,మండల కార్యదర్శి బోంతల లక్ష్మి నారాయణ,జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం,భవన నిర్మాణ కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎల్తూరి శంకర్,జిల్లా సమితి సభ్యులు అక్కపెల్లి బాపు,పట్టణ సహాయ కార్యదర్శి శనిగరపు రాజేందర్, అడేపు రాజమౌళి,రత్నం రాజం,ఐలయ్య,బోంకూరి రాంచందర్,సాగే గట్టయ్య, బండారి శంకర్,కె.నారాయణ, భరత్,శీలం చంద్రన్న,బి.రాజ్ కుమార్,కుమార్, కె.మల్లన్న,రాయమల్లు,బి.రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యువ ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి: శ్రీరాంపూర్ జీఎం యం. సురేష్



నస్పూర్, మార్చి 25, ప్రజాపాలన ప్రతినిధి : సింగరేణి సంస్థ లో నూతనంగా ఉద్యోగాలు పొందిన యువ ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి శ్రీరాంపూర్ జీఎం యం. సురేష్ అన్నారు. శుక్రవారం కారుణ్య నియామకాలలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో నియామకం పొందిన 69 మంది యువతీ,యువకులకు జీఎం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందని అన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు సర్ఫేస్ లో లైట్ జాబ్ కోసం ప్రయత్నం చేయకుండా, గైర్హాజరు కాకుండా ఉద్యోగం చేసుకోవాలని అన్నారు. తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, క్రమశిక్షణతో ఉద్యోగం చేసుకోవాలని, సింగరేణి లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులను, అత్త మామలను మంచిగా చూసుకోవాలని సూచించారు. సింగరేణిలో రెండవ తరానికి ఉద్యోగాలు రావడం మీ అదృష్టంగా భావించాలని అన్నారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ దిశానిర్దేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రగతిపథంలో వెళుతుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉద్యోగంలో నైపుణ్యాన్ని పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సీనియర్ ఉద్యోగుల సలహాలు సూచనలు తీసుకుని ప్రమాద రహిత సింగరేణిగా చేయాలని కోరారు. ఈ రోజు వరకు శ్రీరాంపూర్ ఏరియాలో 2435 కారుణ్య నియామక పత్రాలను జారీ చేయడం జరిగిందని సింగరేణి వ్యాప్తంగా 8207 కారుణ్య నియామక పత్రాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం గుప్తా, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , ఆర్ కే 5 %ఽ%6 గ్రూప్ గనుల ఏజెంట్ ఏ.వి.రెడ్డి , శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమ రెడ్డి, డీజీఎం పర్సనల్ గోవింద రాజు, అరవింద రావు, సీనియర్ పీఓ లు కాంతారావు, ప్రకాష్ రావు, జిఎం ఆఫీసు పిట్ సెక్రెటరీ పివి.రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ మటేటి వెంకట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వం కూల్చడమే బీజేపీ ధ్యేయం



ఇబ్రహీంపట్నం మార్చి 25 ప్రజాపాలన ప్రతినిధి : కరెంటు చార్జీలు పెంచినందుకు నిరసనగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ఉన్న సబ్ స్టేషన్ ముందు బిజెపి మున్సిపల్ అధ్యక్షులు బూడిద నర్సింహారెడ్డి, దండే శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలను విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు భారం చేయవద్దని, కేసీఆర్ ప్రభునికి త్వరలోనే ప్రజలు చమర గీత పడతారని అన్నారు, కౌన్సిలర్ ముత్యాల భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ%శీ% పేద ప్రజలకు కరెంట్ ఛార్జీలు పెంచి నడ్డి విరుస్తున్నారు ప్రభుత్వం గద్దె దించలిని కోరారు నోటిఫికేషన్లు తప్ప నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని కేసీఆర్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి మళ్లీ రాష్ట్రాన్ని ఏళ్లాలని తహతహలడుతున్నాడు అని అన్నారు ఈ కార్యక్రమంలో అసంబ్లీ కన్వీనర్ నాయిని సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో దళిత బంధు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తప్ప సామాన్య పేదవాడికి అందుకోలేద అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం కుంటిసాకులతో వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు కిస్సాన్ మోర్చా అధ్యక్షుడు జక్క రవీందర్ రెడ్డి,మోగిలి గణేష్, సతీష్, లింగం శ్రీకాంత్,శేకర్ రెడ్డి,విఠల్ రెడ్డి, శ్వేత, శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కాటం రాజు గౌడ్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మలుపు

'నేను మెడిసిన్ చేస్తా! డిగ్రీ చదవను' అనేవాడు ప్రభాకర్.

'నేను ఇంజనీరింగ్ చేస్తా!' అనేవాడు ఎ.ఎల్. కాంతం.

'ఇంగ్లీషులో ఫెయిల్ అవుతానేమోననే భయాన్ని ఎవరికీ చెప్పలేదు.

16 జూన్, 1967న ఆంధ్రభూమి దినపత్రికలో 12వ తరగతి పరీక్షా ఫలితాలు ప్రకటించారు. నాకు ఫస్ట్‌క్లాస్ రాదని అనిపించి ముందు సెకండ్ క్లాస్‌లో నా నెంబర్ చూసుకున్నాను కనపడలేదు. థర్డ్ క్లాస్‌లో చూశాను కనపడలేదు. చివరకు ఇంగ్లీషులో ఫెయిలయి పరీక్ష పోయిందని భావించి నిరాశగా ఇంట్లో కూర్చున్నాను.

అంతలో భీమనాతి ప్రభాకర్ ఆనందంతో పరుగెత్తుకుంటూ వచ్చాడు. మనం ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాం అన్నాడు. నాకు కళ్లు బైర్లు కమ్మాయి. పేపర్లో ఏమీ కనిపించలేదు. 7399 హాల్ టిక్కెట్ నెంబర్‌ను అండర్‌లైన్ చేసి చూపిన తరువాత నా ఆనందానికి అంతులేదు. ఫస్ట్‌క్లాస్‌లో పాసైన ఆనందంతో మ్యానపురి రాజనర్సయ్య, లక్ష్మణాచారి, నేను గుర్రం నరహరి సైకిళ్లపై డబల్ తొక్కుతూ 50 కి.మీ. దూరంలో వున్న కరీంనగర్ టౌన్‌కు వెళ్లి రెండు సినిమాలు చూసి వచ్చాము.

బోర్డు నుండి మార్కుల లిస్టు వచ్చాక చూసుకుంటే వెయ్యికి 642 మార్కులు వచ్చాయి. ఇంగ్లీషులో 43 మార్కులు వచ్చాయి. ఫెయిలవుతాననుకున్న ఇంగ్లీషులో 43 మార్కులు రావడం సంతోషం కలిగించింది. ఆ సంతోషం ఎంతోసేపు నిలువ లేదు. పాతదే వుండి ఉంటే ఇంగ్లీషు పాఠ్య పుస్తకం వుండి వుంటే గెస్‌పేపర్ ప్రకారం పరీక్ష రాస్తే 65కిపైగా మార్కులు వచ్చి వుండేవి కదా అని బాధ వెన్నాడింది. రెండు నెలలు భయంకరమైన కలలతో ఇంగ్లీషు పరీక్ష నన్ను భూతంలా భయపెట్టడంతో ఇంగ్లీషు పాసైనప్పటికీ, ఇంగ్లీషుపై వ్యతిరేకత క్రమంగా పెరుగుతూ వచ్చింది. తెలుగులో నేను రాసిన పద్యాలు, రచనలు పత్రికల్లో అచ్చు కావడం, ఇంగ్లీషు పట్టుబడకపోవడం వల్ల తెలుగు భాష సబ్జెక్టుపై అభిమానం పెరిగింది. క్రమంగా ఇంగ్లీషు అంటే ఒక సంకోచం, భయం, ఇంగ్లీషు నాకు రాదు అనే ఆలోచన పెరుగుతూ పోయింది. ఇందుకు భిన్నంగా దాసరి రామస్వామి ఇంగ్లీషులో డైలాగులు కొడుతూ మమ్మల్ని అదరగొడుతుండేవాడు. ఆ ఇంగ్లీషులో ఎన్ని తప్పులున్నా మాకు అది ఆశ్చర్యంగానే వుండేది.

జగిత్యాల డిగ్రీ కాలేజీలో దాసరి రామస్వామి, భీమనాతి ప్రభాకర్, కామర్స్ ప్రభాకరరావు, బలవంతాపూర్ సదానందరెడ్డి, లక్ష్మీపురం రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, కప్పల దామోదర్, శాంతి రాజమౌళి, అలిశెట్టి రాజమురళి, అలిశెట్టి గోపాల్ కిషన్, ఉప్పులంచ శంకర్, గంటాల సత్తెయ్య తదితర మిత్రులు డిగ్రీలోచేరారు.

నేను బి.కామ్‌లో చేరడానికి దరఖాస్తు చేశాను. ఫస్ట్‌క్లాస్ వచ్చింది కనుక ఫస్ట్ లిస్ట్‌లోనే సెలక్ట్ అయ్యాను. 220 రూపాయలు ఫీజు కట్టాలి. అమ్మ తన దగ్గర లేవనడంతో మా వెంకటాపురం చిన్నాన్న దగ్గరకు వెళ్లి ఫీజు కోసం డబ్బులు తీసుకొని వచ్చాను. ఇంట్లో దాచిపెట్టాను. అసలు ఫీజు ఎందుకు కట్టాలి, నాకు పోస్టాఫీసులో ఉద్యోగం వస్తుంది కదా ఆరు నెలల్లో ఉద్యోగం వస్తే డిగ్రీ వదిలేసి వెళ్లిపోవాల్సిందే. ఇప్పుడు ఫీజు కట్టడం దండగ అనుకున్నాను. కొంతమంది స్కూలు ఉపాధ్యాయులు ఏమైతేనేమి ఫీజు కట్టి జాయినైయితే మంచిది కదా అని చెప్పి చూశారు. నా పేదరికం నుండి పుట్టిన ఆలోచనలు అందుకు అంగీకరించలేదు. దాంతో నేను కాలేజీలో జాయిన్ కాలేదు.

ఎక్కడో పుట్టి పెరిగిన వాళ్లం స్కూల్లో ఒకటయ్యాం. కొందరం రెండో తరగతి నుండి, కొందరు అయిదో తరగతి నుండి, మరికొందరు ఆరో తరగతి నుండి, ఇంకొందరు పదో తరగతి నుండి క్లాస్‌మేట్స్ అయ్యారు. స్నేహితులయ్యారు. 12వ తరగతి తరువాత చిన్నప్పటి నుండి ఒకటిగా బతికిన స్నేహితులం విడిపోవాల్సి వచ్చింది. పేదరికం మా దారులను వేరు చేసింది. కొందరు చదువులో ముందుకు సాగారు. కొందరు ఫెయిలయి ఆగిపోయారు. మాలాంటి వాళ్లు ఎందరో పాసై కూడా డ్రాపవుట్స్‌గా మిగిలిపోయాం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## అఖిల పక్షపార్టీల నాయకుల రెప్రజన్ టేషన్కు ఎమ్మెల్యే భట్టి విక్రమార్క సానుకూల తక్షణ స్పందన



మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి : మధిరనియోజకవర్గ పరిధిలో అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో సెల్ఫీ మల్లు భట్టి విక్రమార్క కలిసిమధిర లోని బడ్డీకొట్ల తాలూకు చిరు వ్యాపారులు ఆందోళన చెందవద్దు బడ్డీకొట్ల తొలగింపు నిలుపు దలకు ఎమ్మెల్యే బట్టీ హామీ చిరు వ్యాపారస్తులకు అండగా ఉండాలనే నిన్నటి అఖిలపక్షాల నిర్ణయం ననుసరించి ఈరోజు పాదయాత్రలో ఉన్న మధిర శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కని ముదిగొండ మండలం అమ్మపేట వద్ద కలిసి మధిరలోని బడ్డీకొట్ల తాలూకు చిరువ్యాపారుల జీవనోపాధికి భంగం కలిగించే చర్యలకు ఉపక్రమించ కుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల తరపున డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సూరంసెట్టి కిషోర్ బెజవాడ రవిబాబు మల్లాది హనుమంతరావు లు వినతిపత్రాన్ని సమర్పించనైనది వెంటనే బట్టీ గారు స్పందించి కలెక్టర్ ఫోన్ చేసి బడ్డీకొట్ల దార్లందరికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేటంతవర్కు బడ్డీకొట్ల తొలగింపు చర్యలు తీసుకొనవద్దని వద్దని చెప్పారు అందుకు ఆమోదించినట్లు ఫోన్ టాక్ లో కలెక్టర్ చెప్పారని మధిర శాసనసభ సభ్యులు భట్ పాదయాత్రలో ఉన్న ప్రజల సమక్షంలో తనకు వినతిపత్రం ఇచ్చిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మధిరనియోజకవర్గ టిడిపి ఇంఛార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర టౌన్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్ సీపీఐ నాయకులు మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు లకు తెలియజేస్తూ ప్రకటించారుమధిరలో బడ్డీకొట్ల తొలగింపు సన్నాహ చర్యలు నిలుపుదల పట్ల అఖిలపక్ష పార్టీల సభ్యులు హర్షం వ్యక్త పరుస్తూ ఎమ్మెల్యే బట్టీ గారికి కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పత్రికా ప్రకటన చేశారు బడ్డీకొట్ల వారు ఆందోళన చెందవద్దని అన్నారు అందరికి మంచే జరుగుతుందన్నారు

## పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి : సిపిఐ డిమాండ్



మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుసిపిఐ పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో కాంప్లెక్స్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బెజవాడ రవి, ఊట్ల కొండలరావు లు ధర్నా నుద్దేశించిమాట్లాడుతూ కేంద్రం లో మోడీ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి ప్రజలపై విపరీతమైన పన్నులభారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ఒకపక్క కరోనా బారినపడి పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా చితికిపోయి బ్రతుకులను భారంగా ఈడుస్తుంటే ప్రజలను రక్షించి ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ప్రజలను దోచుకుంటున్నాయని విమర్శించారు. ములిగే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా తెలంగాణా ప్రభుత్వం కెసిఆర్ కూడా కరెంట్ చార్జిలను, టిక్కెట్ రెట్లను పెంచి మోడీకి మించినవాడుగా తయారయ్యాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ ధర్నా కార్యక్రమం లో సిపిఐ జిల్లాసమితి సభ్యులు ప్రకాశరావు, సిపిఐ మండల సహాయకార్యదర్శి చావా మురళి,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, సిపిఐ మండల నాయకులు రంగు నాగకృష్ణ,సిరివేరు శ్రీను, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఆటో యూనియన్ నాయకులు అక్కులు మొదలగు వారు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జర్నలిస్ట్ డైరీ ఆవిష్కరణ




మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి : హైదరాబాద్ రవీంద్రభారతి లో జరుగుతున్న మున్నూరుకాపు ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం తో పాటు మున్నూరుకాపు జర్నలిస్ట్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి మంత్రి గంగుల కమలాక పాల్గొని మున్నూరు కాపు సంఘం నాయకులు మనం ధైర్యంచెప్పి కాపు సంఘం నాయకులు అన్ని పార్టీలో కాపులు పై చేయి ఉంటూ అన్ని వర్గాలు అన్ని కులాలను సమన్వయంతో పని చేస్తున్నాయని అందుకే మున్నూరుకాపు మంచి పేరు ఉందని వారు తెలిపారు ఈ సందర్భంగా మున్నూరు కాపు బిడ్డ చిరు వ్యాపార సంఘం అధ్యక్షులు స్నేహ ప్రజాపాలన విలేఖరి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ గారికి కి మామిడి హరికృష్ణ భాషా సంస్కృతి డైరెక్టర్ హైదరాబాద్ వారి చేతుల మీదగా రవీంద్రభారతిలో చిరు సత్కారం పొంది మధిర వాసి కళాకారుడు పసుపులేటి శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన్యవాదాలు తెలుపుతూ మధిర కళాకారులకు శుభ అభినందనలు తెలిపి మామిడిహరికృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ..జిల్లా కాపు సంఘం అధ్యక్షులు పారా నాగేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి కలిశెట్టి విజయ్ కుమార్ , సంఘం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ మేకల భిక్షమయ్య , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల గాంధీ , నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల క్రిష్ణ , ఉపాధ్యాయుల ప్రకాశ రావు, మాధురి మధు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ,నాగసాయి శేఖర్, కూరాకుల గోపి , రామిశెట్టి విజేత బృందంలో ఉన్నారు

## పెంచిన గ్యాస్,చమురు ధరలు తగ్గించాలి



నస్పూర్, మార్చి 25, ప్రజాపాలన ప్రతినిధి: పెంచిన గ్యాస్ ,చమురు ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, దిష్టి బొమ్మ దహనం చేశారు. శుక్రవారం నస్పూర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గ్యాస్,చమురు ధరలు పెంచుతూ సమాన్యులపై ఆర్థిక భారం మోపుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న సహజ సంపదలను ప్రభుత్వ రంగ పరిశ్రమలను కొద్ది మంది పెట్టుబడిదారులకు దాసోహం చేసేందుకే కంకణం కట్టుకొని పని చేస్తోందన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ను రిలయన్స్ సంస్థకు కట్టబెదుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం కంటే కార్పొరేట్ కంపెనీల కోసమే పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, కారుకూరి నగేష్, ఏవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి, సన్నీ గౌడ్ . మొగిలి లక్ష్మణ్, లచ్చిరెడ్డి, కోడి వెంకటేశం, సారంగపాణి, శాఖ పురం కిరణ్ కుమార్, సంతోష్, రావుల రాజయ్య, శంకరయ్య ఉయ్యాల శంకర్, హరీష్. నవీన్ కురుమ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ టి యు దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



బోనకల్, మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి: సి ఐ టి యు దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి అంటూ బోనకల్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు బోనకల్ మండల కార్యదర్శి బోయినపల్లి వీరబాబు మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోళ్లను రద్దుచేయాలని, ఈ నెల మార్చి 28 29 తేదీల్లో జరిగే రెండు రోజుల దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, జాతీయ ఫెడరేషన్ అసోసియేషన్లు, అఖిలభారత కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చాయి. అదేవిధంగా 1996 చట్టాన్ని తొలగించకుండా అమలు చేయాలని, ఓ హెచ్ ఎస్ కోడ్ లను 2020 లో కలపొద్దని,1979 వలస కార్మికుల చట్టం,1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం,1998 సేస్సు చట్టాలను రక్షించుకోవాలని, పెన్షన్ స్కీమ్ అమలుకు కేంద్రమే బడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, నిర్మాణం లో వాడే ముడిసరుకుల ధరలు పై జిఎస్టి తొలగించాలని, సెంట్రల్ వెల్ఫేర్ బోర్డు తిరిగి పునర్నిర్మించాలని, కేంద్ర బడ్జెట్ లో అసంఘటిత కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా (బుజ్జి), భవన నిర్మాణ కార్మికులు ఎస్.కె మీరాస, గద్దె వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రాము, కనకయ్య, వెంకటేశ్వర్లు, గంగుల కృష్ణయ్య, ముక్కాల రాము, రామారావు, హుసేని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాటూర్ విద్యార్థులకు టోల్ ఫ్రీ నంబర్స్ పై షీటీమ్స్ అవగాహన సదస్సు

మధిర మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం మాటూరు గ్రామంలో శుక్రవారం నాడుమాటూరు హైస్కూల్ విద్యార్థులకు వైరా సబ్ డివిజన్ నుంచి విచ్చేసిన షీ టీమ్స్ ఇన్ ఛార్జ్ చిరంజీవి, వెంకటేశ్వర్లు, శివ వివిధ రకాల టోల్ ఫ్రీ నెంబర్లు, క్యూ ఆర్ కోడ్ తో కంప్లైంట్, సైబర్ క్రైమ్ తదితర వివరాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆపద సమయాల్లో విద్యార్థులందరూ టోల్ ఫ్రీ నంబర్స్ ఐనటువంటి 9494933940 / 100 /1098 కు డయల్ చేసి రక్షణ పొందవచ్చని షీ టీమ్స్ ఇంచార్జి చిరంజీవి తెలిపారు. అదేవిదంగా స్మార్ట్ ఫోన్ వాడకం పెరగడం వల్ల సైబర్ నేరాలు పెరిగాయని, దాన్ని నిరోధించడానికి సైబర్క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 155260 / 1930 ద్వారా 24 గంటల్లో పోయిన సొమ్మును రికవరీ చేయవచ్చని వెంకటేశ్వర్లు తెలిపారు. మైనర్ విద్యార్థులు టూ వీలర్ వాహనాలు నడిపితే ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఉంటుంది కావున వాటికి దూరంగా ఉండాలని షీ టీమ్స్ సభ్యులు శివ తెలిపారు. అదేవిధంగా వారి తల్లిదండ్రులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించేలా అవగాహన పరచాలని తెలిపారు. ప్రభుత్వం వారు ప్రకటించిన డిస్కౌంట్ తో పెండింగ్ చలానాలను క్లియర్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందపురం ( ఏ) గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం





బోనకల్ మార్చి 25 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం (ఏ) గ్రామంలో సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ అనుభవజ్ఞులైన డాక్టర్ ల చే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ భాగం శ్రీనివాసరావు మాట్లాడుతూ, కనీసం పది హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారని అన్నారు. గ్రామంలో ప్రజలు తమ సమస్యల గురించి చెప్పగా వారికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , మేడిపల్లి కోటేశ్వరరావు, కావూరి జనార్దన్ రావు, కావూరి శంకర్రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమ బిందు, మమత హాస్పిటల్ డాక్టర్స్ , హాస్పిటల్ సిబ్బంది గ్రామపంచాయతీ వర్కర్స్ దార సురేష్ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంధం ఫౌండేషన్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సినీ నటుడు శివారెడ్డి బొంతు రామ్మోహన్



మేడిపల్లి, మార్చి 25 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ చిన్న చెరువులో గంధం ఫౌండేషన్ అద్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రముఖ సినీనటుడు, మిమిక్రి ఆర్టిస్ట్ శివారెడ్డి,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. యువత మొబైల్ ఫోన్ లకు అలవాటు పడి క్రీడల పట్ల ఆసక్తి కోల్పోయి, అనారోగ్యంపాలు అవుతున్నారని సినీ నటుడు శివారెడ్డి తెలిపారు. వ్యాయామం,ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించి క్రీడాస్ఫూర్తి నెలకొల్పుతున్న నిర్వహకులు గంధం ఫౌండేషన్ చైర్మన్ గంధం నాగేశ్వరరావును అభినందించారు. ఈ సందర్భంగా గంధం ఫౌండేషన్ చైర్మన్ గంధం నాగేశ్వరావు మాట్లడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలలో 18 జట్లు పాల్గొంటాయని, ప్రథమ బహుమతి రూ 27000 గాను, ద్వితీయ బహుమతి రూ 7000 రూపాయల బహుమతి, ట్రోఫీ ని అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజన్న, రెడ్డి సంఘం ప్రతినిధి నారాయణ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి, సదానంద్, జగదీష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రవిచారి, తుట్ నరసింహ, వెంపటి శ్రీను, మనీష్ ,శ్రీనివాస్,సమీర్ ,సాగర్ ,కిరణ్ ,సాయి ,మున్నా ,లడ్డు ,మరియు క్రీడాకారులు అదికసంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విజిలెన్స్ అధికారి



ఇబ్రహీంపట్నం, మార్చి 25 (ప్రజాపాలన ప్రతినిధి): మండలం లోని వర్ష కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య పాఠశాల పరిసరాలు తరగతి గదులు పరిశుభ్రంగా వుండడం పట్ల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి నీ అభినందించారు ఆయన విద్యార్థుల తో మాట్లాడుతూ తరగతి గదులు పాఠశాల పరిసరాలు శుభ్రంగా వుంచుకున్నట్లే మీ ఇల్లు, వార్డులు శుభ్రంగా వుంచడం ద్వారా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఉండటానికి మీరు మీ తల్లిదండ్రులను చైతన్య పరచాలని విద్యార్థులకు తెలిపారుగ్రామంలో స్వచ్ఛ వార్డ్ లను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వాలని ఈ సందర్భంగా సర్పంచ్ కు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల తుకారాం,ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్,ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

# 'ఆర్ఆర్ఆర్' : ఎమోషనల్ యాక్షన్ విజువల్ ట్రీట్ !




రాజమౌళి ఎన్టీఆర్ రామ్ చరణ్ కలయికలో తెరకెక్కిన భారీ క్రేజీ మల్టీస్టారర్ 'ఆర్ఆర్ఆర్'. కాగా ఈ సినిమా ఈ రోజే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల అయింది. మరి ప్రేక్షకులను ఈ సినిమా ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం !

కథ :

నిజాంను కలవడానికి వచ్చిన బ్రిటిష్ దొర ఓ గోండు పిల్లను బలవంతంగా తీసుకువెళ్తాడు. ఆ గోండు జాతి కాపరి కొమురం భీమ్ (ఎన్టీఆర్) తమ గూడెం పిల్ల కోసం దొరల ఏలుబడిలో ఉన్న ఢిల్లీలో అడుగుపెడతాడు. కొమురం భీం (ఎన్టీఆర్) సంగతి తెలిసిన బ్రిటిష్ ప్రభుత్వం.. అతన్ని పట్టుకునే బాధ్యతను సీతారామరాజు (రామ్ చరణ్)కు అప్పగిస్తోంది. రామరాజు – కొమురం భీమ్ ఎవరి లక్ష్యాల వైపు వాళ్ళు సాగుతూ ఉండగా.. మధ్యలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల మధ్య ఇద్దరు ప్రాణ స్నేహితులుగా మారతారు. అయితే, ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘనల అనంతరం ఇద్దరు ఒకరి పై ఒకరు దాడి చేసుకోవాల్సి వస్తోంది. ఆ తర్వాత ఏమి జరిగింది ? భీమ్ విషయంలో రామరాజు ఎలాంటి నిర్ణయం తీసుకున్నాడు ? భీమ్ ను అనుకోకుండా కలుసుకున్న సీత (అలియా భట్) అతనికి రామరాజు గతం గురించి ఏమి చెపుతుంది ? వీరి స్నేహం చివరకు ఎలాంటి మలుపు తీసుకుంది ? బ్రిటిష్ ప్రభుత్వం పై భీమ్, రామరాజు కలిసి ఏ విధంగా పోరాటం చేశారు ? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ :

అత్యంత భారీ అంచనాలతో వచ్చిన ఈ అద్భుతమైన యాక్షన్ ఎమోషనల్ పీరియాడిక్ డ్రామాలో.. పవర్ ఫుల్ ఎమోషన్స్, భారీ తారాగణం మరియు రాజమౌళి డైరెక్షన్ వంటి అంశాలు కారణంగా ఈ సినిమా చాలా బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్, చరణ్ ల నటన హృదయాలను హత్తుకుంది. ఇద్దరి పాత్రల మధ్య ఎమోషన్స్ గుండె బరువెక్కేలా ఉన్నాయి. ఇద్దరి ఐడియాలజీ పూర్తిగా వేరు అయినా.. రెండు పాత్రల మధ్య బాండింగ్ ను రాజమౌళి చాలా బాగా ఎలివేట్ చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఫ్యాన్స్ కు 'ఆర్ఆర్ఆర్' రూపంలో గుర్తుపెట్టుకునే మంచి యాక్షన్ విజువల్ ట్రీట్ ఇచ్చారు రాజమౌళి. ఇక ఎన్టీఆర్ తన పరిపక్వతమైన నటనతో, చరణ్ తన ఎమోషనల్ కనెక్టివిటీతో ఈ చిత్రంలోనే ఇద్దరు ఉత్తమమైన నటనను కనబర్చారు. ముఖ్యంగా క్లిష్టమైన కొన్ని యాక్షన్ సన్నివేశాల్లో హీరోలిద్దరూ తమ మార్క్ యాక్షన్ తో, నటనతో సినిమాకే హైలెట్ గా నిలిచారు. అలాగే ప్రధాన పాత్రలో నటించిన అజయ్ దేవగణ్ కూడా చాలా బాగా నటించాడు. హీరోయిన్స్ గా నటించిన అలియా భట్, ఒలివియా మోరిస్ తమ నటనతో ఎమోషనల్ సీన్స్ లో అద్భుతంగా నటించారు. దర్శకుడు రాజమౌళి ఒక పాత్రకి మరో పాత్రకు మధ్య మంచి వైవిధ్యాన్ని చూపిస్తూ.. ప్రతి పాత్రను కథలో కలిసిపోయేలా ప్లే రాసుకోవటం కూడా బాగా ఆకట్టకుంది. మెయిన్ గా ఎన్టీఆర్ – చరణ్ మధ్య వచ్చే సన్నివేశాలు కూడా చాలా బాగున్నాయి. అలాగే మిగిలిన స్టార్ల స్క్రీన్ ప్రెజెన్స్, వారి నటన మరియు భావోద్వేగమైన ఎమోషన్స్, మరియు డైలాగ్స్ సినిమాలోనే ప్లస్ పాయింట్స్ గా నిలిచాయి. అలాగే మిగిలిన నటీనటులు గెటప్స్ వారి పాత్రల తాలూకు ఎలివేషన్స్ కూడా బాగున్నాయి.

మైనస్ పాయింట్స్ :

అద్భుతమైన ఎమోషన్స్ తో విజువల్స్ తో వచ్చిన ఈ 'హై యాక్షన్ ఎమోషనల్ ఎంటర్ టైనర్' చాలా వరకు బాగా ఆకట్టుకున్నా.. కథ పరంగా వచ్చే కొన్ని సీన్స్ సినిమా స్థాయికి తగ్గట్లు పూర్తి స్థాయిలో ఆకట్టుకోవు. అలాగే సినిమాలో ఉన్నంత హైప్ ను సినిమా మొత్తం కంటిన్యూ చేయలేక పోయారు. మెయిన్ గా సెకండ్ హాఫ్ ఫస్ట్ హాఫ్ స్థాయిలో ఎఫెక్టివ్ గా లేదు. అలాగే అలియా భట్ చరణ్ ల మధ్య లవ్ ట్రాక్ కూడా పూర్తి స్థాయిలో ఆకట్టుకునే విధంగా లేదు. ఎన్టీఆర్ చరణ్ రెగ్యులర్ మాస్ ను ఎక్కువగా ఎక్స్ పెక్ట్ చేసి వెళ్లితే మాత్రం అక్కడక్కడ కొంతవరకు నిరాశ తప్పదు. అలాగే సెకెండ్ హాఫ్ లో కూడా కొన్ని సీన్స్ స్లోగా సాగుతాయి.

సాంకేతిక విభాగం :

ఈ సినిమాకు సంబంధించి సాంకేతిక విభాగం గురించి మాట్లాడుకుంటే.. సినిమాటోగ్రఫీ వర్క్ అద్భుతంగా ఉంది. సినిమాలోని కీలక సన్నివేశాలతో పాటు మిగిలిన యాక్షన్ సన్నివేశాలను కూడా కథాకథనాలకు అనుగుణంగా అద్భుతంగా చిత్రీకరించారు. ఎడిటింగ్ కూడా చాలా బాగుంది. ఇక సంగీత దర్శకుడు కీరవాణి సమకూర్చిన పాటలు చాలా బాగున్నాయి. వాటి పిక్చరైజేషన్ కూడా చాలా బాగుంది. నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంది. నిర్మాత డి.వి.వి దానయ్య ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి.

తీర్పు :

విజువల్ వండర్ గా సాగిన ఈ ఎమోషనల్ క్లాసిక్ డ్రామాలో.. గొప్ప యాక్షన్ సీక్వెన్సెస్ తో పాటు ఫీల్ గుడ్ ఎమోషన్స్ కూడా చాలా బాగున్నాయి. ఎన్టీఆర్ చరణ్ నటన, రాజమౌళి దర్శకత్వ పనితనం, కీరవాణి సంగీత స్వరాలు.. మొత్తం సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయితే, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేకపోవడం, అలియా, అజయ్ పాత్రలు పూర్తి సంతృప్తికరంగా లేకపోవడం సినిమాకి బలహీనతలుగా నిలిచాయి. ఓవరాల్ గా 'ఆర్ఆర్ఆర్' ఆకట్టుకుంది. ఈ చిత్రం ఓ మంచి ఎమోషనల్ యాక్షన్ విజువల్ ట్రీట్ లా అనిపిస్తుంది.



## బుల్లితెరపై కూడా ఈ జోరేంది సామీ




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఎక్కడా తగ్గడం లేదుగా.. థియేటర్లలో తన సత్తాని చాటిన బన్నీ అదే జోరుని ఓటీటీ వేదికపై చూపించాడు. ఇప్పుడు బుల్లితెరపై కూడా ఎక్కడా తగ్గేదేలే అని తన క్రేజ్ ని మరోసారి నిరూపించడం ఆసక్తికరంగా మారింది. వివరాల్లోకి వెళితే.. అల్లు అర్జున్ నటించిన భారీ క్రేజీ చిత్రం పుష్ప ది రైజ్. స్టార్ డైరెక్టర్ సుకుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా సంచలనం సృష్టించింది. తెలుగుతో పాటు పాన్ ఇండియా రేంజ్ లో తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో ఈ మూవీ ఓ రేంజ్ లో వసూళ్ల వర్షం కురిపించింది. మరీ ముఖ్యంగా ఉత్తరాదిలో ఈ మూవీ సాధించిన వసూళ్లు బాలీవుడ్ మేకర్స్ తో పాటు స్టార్స్ కి నిద్ర పట్టనివ్వడం లేదు. ఒక ప్రాంతీయ చిత్రం జాతీయ స్థాయిలో వసూళ్ల సునామీని సృష్టించడం చాలా వరకు ట్రేడ్ వర్గాలే ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఉత్తరాదిలో ఈ మూవీ 100 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి రికార్డు సృష్టించింది. అంతే కాకుండీ మూవీ సిగ్నేచర్ స్టెప్ ఊ అంటావా హుక్ స్టెప్ శ్రీవల్లీ.. స్టెప్ తగ్గేదేలే డైలాగ్ వరల్డ్ వైడ్ గా వైరల్ గా మారాయి. అంతే కాకుండా ఈ మూవీని ప్రతీ స్టార్ సెలబ్రిటీ ఓన్ చేసుకుని ఇన్ స్టా రీల్స్ చేస్తూ మరింత వైరల్ చేశారు. ఓ విధంగా చెప్పాలంటే పుష్ప కు వరల్డ్ వైడ్ గా ప్రచార కర్తలుగా మారి మరీ సినిమాని వైరల్ అయ్యేలా చేశారు. కొంత మంది దీనిపై పెయిడ్ ప్రమోషన్స్ అంటూ సెటైర్లు వేసినా సినిమాకు మాత్రం రావాల్సిన పబ్లిసిటీ అయితే వచ్చేసింది. మునుపెన్నడూ ఏ తెలుగు చిత్రానికి రాని పబ్లిసిటీ ఈ మూవీకి వరల్డ్ వైడ్ గా దక్కింది. దీంతో సినిమా ప్రతీ ప్లాట్ పామ్ లోనూ తగ్గేదేలే అనే రేంజ్ లో హల్ చల్ చేసింది. థియేటర్లలో వుండగానే ఈ మూవీని ఓటీటీలో రిలీజ్ చేశారు. అక్కడ కూడా రికార్డు స్థాయి వీవర్ షిప్ తో దుమ్ము దులిపేసింది. తాజాగా బుల్లితెరపై టెలివిజన్ లో ఈ మూవీని ప్రీమియర్ చేశారు. అక్కడ కూడా అదిరిపోయే టీఆర్పీతో పుష్ప తగ్గేదేలే అని మరోసారి నిరూపించింది. ఈ సినిమాకు బుల్లితెరపై రికార్డు స్థాయి రేటింగ్ నమోదు కావడం విశేషం. ఈ మూవీకి 22.5 టీఆర్పీ రేటింగ్ నమోదైంది. అల వైకుంఠపురములో ఏకంగా 29.4 రేటింటిని సాధించించి రికార్డు నెలకొల్పింది. మమేష్ నటించిన సరిలేరు నీకెవ్వరు 19.2. ఉప్పెన 18 క్రాక్ 11.66 రేటింగ్స్ సాధించాయి. ఇలా టాప్ 5 రేటింగ్స్ సాధించిన చిత్రాల్లో ముందు వరుసలో తొలి రెండు స్థానాల్ని బన్నీ నటించిన చిత్రాలు సొంతం చేసుకోవడం విశేషం.

## త్రివిక్రమ్ విషయంలో ఫన్నీ ఫ్యాక్ట్ రివీల్ చేసిన పవన్.!




మన టాలీవుడ్ లో ఉన్నటువంటి పలువురు స్టార్ హీరోలు మరియు ఆయా స్టార్ దర్శకులకి చాలా అవినావబంధం ఉంది. మరి ఈ దర్శక, హీరోల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ బాండ్ కూడా ఒకటి. "జల్సా" నుంచి స్టార్ట్ అయ్యిన ఈ ఇద్దరి ప్రయాణం ఇప్పటికీ కొనసాగుతుంది. దాదాపు ఇద్దరిలో ఒకే లక్షణాలు ఉండడం బాగా ప్లస్ అవ్వడంతో మరింతగా వీరి స్నేహం బలపడింది. అయితే నిన్న హైదరాబాద్ లో జరిగినటువంటి ఒక పుస్తక ఆవిష్కరణలో పవన్ త్రివిక్రమ్ విషయంలో ఇంట్రెస్టింగ్ ఫ్యాక్ట్ ని రివీల్ చేశారు. త్రివిక్రమ్ కి తనకి మాత్రం పుస్తకాల విషయంలో తేడా వస్తుంది అని నా దగ్గర ఏదన్నా పుస్తకం ఉంటే అది అతనికి నచ్చి తాను అడిగినా ఇవ్వనని దాచెయ్యాలని చూస్తానని, కావాలంటే ఒక సినిమా ఫ్రీ గా అయినా చేసేస్తా కానీ పుస్తకం ఇవ్వమంటే మాత్రం ఇవ్వలేనని పవన్ తెలిపారు. దీనితో ఈ మాటలు వారి ఫ్యాన్స్ లో మంచి వైరల్ గా మారాయి.

# అభిమానిగా మారి అల్లరి చేసిన ఉపాసన



దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూసిన విజువల్ వండర్ ట్రిపుల్ ఆర్ రానే వచ్చేసింది. థియేటర్లకు దేశ వ్యాప్తంగా పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. దాదాపు మూడున్నరేళ్ల పాటు ఇద్దరు స్టార్ హీరోలు స్టార్ డైరెక్టర్ శ్రమించి చేసిన భారీ మల్టీస్టారర్ ఎట్టకేలకు మార్చి 25న శుక్రవారం థియేటర్లలోకి వచ్చేసింది. బెనిఫిట్ షోలతో అర్ధరాత్రి నుంచే ట్రిపుల్ ఆర్ హంగామా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొదలైంది. ఇప్పటికే మూవీ టాక్ ఏంటో బయటికి వచ్చేసింది. ఓవర్సీస్ లోనూ షోలు పడిపోవడంతో బొమ్మ బ్లాక్ బస్టర్ అనే టాక్ వచ్చేసింది. పాన్ ఇండియా రేంజ్ లో ఇక రికార్డుల మోత మొదలైనట్టేనంటూ ట్రేడ్ వర్గాలు అప్పుడే లెక్కలు వేయడం మొదలుపెట్టారు. ఇప్పుడు ఎక్కడ చూసినా.. ఎక్కడ విన్నా ట్రిపుల్ ఆర్ చర్చే నడుస్తోంది. అంతగా ప్రభావితం చేస్తున్న ఈమూవీని థియేటర్లలో చూడాలని జనం తండోపతండాలుగా ఎగబడుతున్నారు. ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలఖరు వరకు అడ్వాన్స్ బుకింగ్స్ దాదాపు పూర్తియిపోయాయి. ఇప్పుడు మిస్సయిన వారు మరో వారం వరకు వేయిట్ చేయక తప్పని పరిస్థితి. ఆ రేంజ్ లో ట్రిపుల్ ఆర్ మేనియా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కొంత మంది క్రిటిక్స్ ఎర్లీమార్నింగ్ షో చూసేసి రేటింగ్ ఇచ్చేశారు. బాలీవుడ్ క్రిటిక్ లు కూడా ఈ సినిమాకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చేసి నెట్టింట హల్ చల్ చేస్తున్నారు. సినిమా రిలీజ్ సందర్భంగా ఏఎంబీ బాల్ లో ఏర్పాటు చేసిన బెనిఫిట్ షో ని ఎన్టీఆర్ కల్యాణ్ రామ్ సోదరులు ఫ్యామిలీస్ తో కలిసి వీక్షించారు. దర్శకుడు రాజమౌళి హీరో రామ్ చరణ్ ఎప్పటి లాగే ముందు అనుకున్నట్టుగానే కూకట్ పల్లిలోని భ్రమరాంబ థియేటర్ లో కుటుంబ సభ్యులతో కలిసి చూశారు. రామ్ చరణ్ తో పాటు ఫ్యామిలీ మెంబర్స్ ఉపాసన థియేటర్ లో సందడి చేశారు. థియేటర్ లో సినిమా చూస్తూ రామ్ చరణ్ వైఫ్ ఉపాసన చేసిన హంగామా అంతా ఇంతా కాదు. అభిమానిగా మారిపోయిన ఉపాసన అభిమానులతో కలిసి పేపర్స్ విసురుతూ హల్ చల్ చేశారు. రామ్ చరణ్ సన్నివేశాలు వచ్చిన ప్రతీ సారి ఓ అభిమానిలా అరుస్తూ స్క్రీన్ పై పేపర్లు చల్లుతూ.. వెనకాల కూర్చున్న రామ్ చరణ్ పై చల్లుతూ ఫ్యాన్స్ లా అరుస్తుంటే ఓ రేంజ్ లో ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారి సందడి చేస్తోంది. మెగా కోడలు ఫ్యాన్ గా మారిపోయి ట్రిపుల్ ఆర్ థియేటర్ లో చేసిన రచ్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. 'వకీల్ సాబ్' మూవీ రిలీజ్ అయిన రోజు తనని తాను మరిచిపోయి దిల్ రాజు స్క్రీన్ పై పేపప్ల చించి విసిరేస్తూ చేసిన హంగామా అందరికి తెలిసిందే. మళ్లీ అదే స్థాయిలో రామ్ చరణ్ కోసం ఉపాసన భ్రమరాంబ థియేటర్లో హల్ చల్ చేయడం విశేషం.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989